నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం
24 జనవరి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల



### భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి సందర్భంగా మంగళవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పి సి సాయిబాబు మాట్లాడుతూ 1943 లోనే సింగపూర్ లో స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ధీశాలి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆనాడు ఆయన భారత సైన్యాన్ని కూడా నిర్మాణం చేశారు.దేశ విదేశాల మద్దతు కూడగట్టి భరతమాత దాస్య విముక్తికి పోరాటం చేశారు. ఆయన అనేక దేశాలు సందర్శించి, వారి మద్దతుతో దేశ స్వాతంత్రం కోసం అహర్నిశలు పాటుపడ్డారు. బ్రిటిష్ వారి కళ్ళుగప్పి ప్రపంచమంతటా పర్యటించి, భారతీయులకు మద్దతు కూడగట్టారు. మొత్తం11సార్లు జైలు శిక్ష అనుభవించారు. జైహింద్ నినాదాన్ని జాతికి అందించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జమ్మద్ బాషా, నర్రా సాంబు, హైమారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**కాపు సంక్షేమ సేన, జనసేన ఆధ్వర్యంలో...**



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: భరతమాత ముద్దుబిడ్డ, స్వాతంత్ర సంగ్రామంలో అగ్రగన్యుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి బ్రిటీషర్లకు వెన్నులో వణుకు పుట్టించిన సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని కాపు సంక్షేమ సేన మరియు జనసేన పార్టీల ఆధ్వర్యంలో బాపట్ల రూరల్ మండలంలో గల అప్పికట్ల గ్రామంలో ఆయన విగ్రహానికి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సేన బాపట్ల జిల్లా అధ్యక్షుడు మాడసాని బాలాజీ, బాపట్ల నియోజకవర్గ అధ్యక్షుడు పర్వత రెడ్డి అనిల్ కుమార్, బాపట్ల టౌన్ ప్రెసిడెంట్ బడి అంకమ్మరావు, జనసైనికులు ఐ నాగరాజు, ఐ శంకర్, టి ఏసుబాబు, టి మరియు బాబు, యు బాబురావు, సిహెచ్ సాంబశివరావు, కె పవన్ మరియు గ్రామ పెద్దలు ఇనగంటి బాపూజీ ,ముప్పాళ్ళ నరేంద్ర, తేళ్ల రాఘవులు, ఇనగంటి సత్యం, మాచవరపు శివ మొదలైన వారు పాల్గొన్నారు.

**నామన వెంకట శివనారాయణ ఆధ్వర్యంలో...**



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ బాపట్ల చీల్ రోడ్డు లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివనారాయణ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నామన శివన్నారాయణ మాట్లాడుతూ నేతాజీ పేరు చెప్పగానే ఒక గంభీరమైన రూపం కళ్ల ముందు మెదలాడుతుంది. స్వాతంత్ర్యం కోసం సాయుధ పోరాటాన్ని ఎంచుకుని, యువతను స్వరాజ్య పోరాటం వైపు తీసుకెళ్లిన ఒక వీరుడు గుర్తొస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ, కర్లపాలెం మండల ప్రధాన కార్యదర్శి షేక్ సత్తార్, ఆరుమళ్ళ సుజిత్ , కాటూరి వెంకట రత్నకుమార్ , ఊస శివరాం ప్రసాద్, కామిశెట్టి సాయి బాబు, నామన శ్యాం కుమార్ మరియు జన సైనికులు అభిమానులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన నిర్మాణ నిధులు రూ 50 లక్షలు ఎక్కడ!మంత్రివర్యా?

- మంజూరై యున్న నిధులతో అభివృద్ధి ఎందుకు చేపట్టలేదు
- భట్టిప్రోలు అంటే మీకు ఎందుకు కక్ష!
- తూనుగుంట్ల సాయిబాబా



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలోని అద్దేపల్లి దళితవాడలో ప్రజల ఉపయోగార్థం తెలుగుదేశం ప్రభుత్వ హయాం లో రూ 50 లక్షలతో అంబ ద్కర్ భవన నిర్మాణమునకు సాంఘిక శాఖ మంత్రి నక్కా ఆనందబాబు నిధులు మంజూరు చేశారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా అన్నారు. మంగళవారం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట -7 కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్య లో వెంటరాగా పోరు బాట కార్యక్రమానికి తూను గుంట్ల సాయిబాబా కదిలి వచ్చారు.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ ఉత్త ర్వులు జీవో నెంబర్ 134 ద్వారా నిధు లు విడుదల చేశారని తెలిపారు.రూ 400 కోట్లతో విజయవాడలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు పట్ల శ్రద్ధ చూపిన రాష్ట్ర మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున తన సొంత నియోజకవర్గంలో అంబేద్కర్ భవనం కోసం మంజూరు చేసిన రూ 50 లక్షల నిధులను గాలికి వదిలే సారని సాయి బాబా ఎద్దేవ చేశారు. అద్దెపల్లి దళిత వాడ ప్రజలకు సమాధానం చెప్పే ధైర్యం ఉందా అంటూ మంత్రి నాగార్జునను సాయిబాబా ప్రశ్నించారు. మంత్రిగా ఆనంద బాబు మంజూరు చేసిన నిధులను కనీసం ఖర్చు పెట్టలేని నిస్సహాయ స్థితిలో ప్రస్తుతం మంత్రి నాగార్జున ఉండటం మంత్రిగా సిగ్గుచే టన్నారు. ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి మొదలు మంత్రి నాగార్జున వరకు మాట తప్పడం, మడం తిప్పటం అలవాటుగా మారిందని, చేసిన అభివృద్ధి లేక నేడు వేమూరు నియోజకవర్గం వదలి సంతనూతలపాడు వెళ్లిన మంత్రి, ఇంకా ఈ అంబేద్కర్ భవ నం గురించి ఏం మాట్లాడగలడు, ఏమి చేయ గల డు అంటూ సాయిబాబా ఎద్దేవచే చారు. ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలను అర్థం చేసుకోవాలని అద్దేపల్లి దళిత అవ సరం కోసం మంజూరైన రూ 50 లక్షలు నిధులు నాగార్జున మురగ పెట్టా రని,ప్రజల సమస్యలు పట్ల స్పందించే నాయకులు ఎవరో, పనిచేయని నాయకులు ఎవరో, ఇప్పటికైనా ప్రజలు తెలుసు కోవాల న్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీలు యడ్ల జయశీలరావు,కనపర్తి సుందరావులు, వేల్పూరి నాగేశ్వరరావు, జంగం శ్యామ్సన్, ఇబ్రహీం బేగ్(బుజ్జి), ఎర్రం శెట్టి శంకర్, కంభం సుధీర్,కనపర్తి రమేష్, శంషుద్దీన్, లంకా ప్రసాద్,ఆదిన బసవ పన్నయ్య, బలిజేపల్లిఅరుణరావు, పునుగు పాటి పున్నారావు, గొట్టుముక్కల లెనిన్, ఇర్ఫాన్ బేగ్,నర్రా గోపి,పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## పోరాడి వీధుల్లో చేరిన అంగన్వాడీలకు సన్మానం



కొల్లూరు,మేజర్‌న్యూస్: కొల్లూరు మండల తోకలవానిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని తురకపాలెం తోకలవానిపాలెం గ్రామాల్లో అంగన్వాడీ సెంటర్స్ లో విధుల్లో చేరిన వర్కర్, హెల్పర్లకు సర్పంచ్ ఆధ్వర్యంలో సన్మానం చేయటం జరిగినది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మరియు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ మాట్లాడుతూ 42 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు వారి సమస్యలపై సుదీర్ఘ పోరాటం నిర్వహించి ప్రజల మద్దతు అనేక కార్మిక వామపక్ష పార్టీల మద్దతు విజయం సాధించారని అన్నారు అంగన్వాడీల పోరాట స్ఫూర్తితో రైతులు కార్మికులు కూలీల సమస్యలపై ప్రజలంతా కదిలి కృషి చేయాలని అన్నారు,రాష్ట్ర ప్రభుత్వ సమస్యలు పరిష్కారం చేయకుండా తాత్సారం చేస్తూ ఉండటం వల్ల మహిళా తల్లులు ఐక్యంగా ఉండటంతో విజయం సాధించారని అన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో పౌష్టిక ఆహారం అందిస్తూ, గర్భిణీలు ,బాలింతలకు సేవలందిస్తున్న వారి సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేసినవారు నిలబడలేదు,గత ప్రభుత్వాలు కూలిపోయినయని అన్నారు,మహిళామణులు ఎస్మా ప్రయోగం చేసిన ,నోటీసులు ఇచ్చినభయపడకుండావారి సమస్యలపై పరిష్కారం అయ్యేవరకు నిలబడి ప్రభుత్వం దిగిచ్చే వరకు పోరాడిన వారందరికీ హృదయపూర్వక అభినందనలు అన్నారు,అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భాగ్యమ్మ, శారద, హెల్పర్లు బుజ్జి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## పోరాడితే పొయ్యేది లేదు బానిస సంకెళ్లు తప్ప



దర్శి, మేజర్‌న్యూస్: పోరాడితే పొయ్యేది ఏమి లేదు బానిస సంకెళ్లు తప్ప అని, సంఘటితంగా పోరాడితే విజయమేనని దర్శి నియోజకవర్గం సిఐటియు కార్యదర్శి తాండవ రంగ రావు అన్నారు. దర్శిలో అంగన్‌వాడీల విజయోత్సవ సభ మంగళవారం జరిగింది. సంఘటితంగా పోరాడితేనే విజయాలు వస్తాయని ఈ 42 రోజుల సమ్మె నిరూపణ చేసిందని సిఐటియు దరిశి నియోజక వర్గ కార్యదర్శి తాండవ రంగారావు అన్నారు. ఐ.సి.డి.ఎస్ ఆఫీసు వద్ద యూనియన్ అధ్యక్షురాలు ఎ.తిరపతమ్మ అధ్యక్షతన దరిశి గడియారం స్థంభం వద్ద టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకుని విజయోత్సవ ప్రదర్శన జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ 42 రోజులపాటు సమ్మెని కొనసాగించడానికి కృషి చేసిన ప్రజా సంఘాలకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. హక్కుల కోసం కార్మికులు, ఉద్యోగులు పోరాటాలు చేస్తేనే హక్కులు వస్తాయని, అందుకోసం ఐక్యంగా పోరాడి విజయం సాధించిన అంగన్ వాడీలు రాష్ట్రంలోని అన్ని తరగతుల పోరాడే శక్తులకు స్ఫూర్తిగా ఉంటాయని అన్నారు. ఈ సభలో ప్రజా సంఘాల నాయకులు కె.హనుమంతరావు, బోడపాటి హనుమంతరావు, వి.ఆంజనేయులు, డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి కె.ఎఫ్.బాబు, దళిత, బిసి సంఘాల నాయకులు గర్నిపూడి ప్రేమ్ కుమార్, నాగమణి, అన్నవరపు వెంకటేశ్వరరావు, బాలమ్మ, ఫాతిమా, ప్రశాంతి పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ 137వ జయంతి



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వలపర్ల గ్రామంలో శ్రీనేతాజీ విద్యాసంస్థ నందు సుభాష్ చంద్రబోస్ 137వ జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ పటానికి విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ విద్యాసంస్థ డైరెక్టర్ సయ్యద్ కరిముల్లా మాట్లాడుతూ సుభాష్ చంద్ర బోస్ గొప్ప స్వాతంత్ర సమరయోధుడు అని ఇతడు 1897 వ సంవత్సరం జనవరి 23వ తేదీన ఒరిస్సా రాష్ట్రంలోని కటక్ పట్టణంలో జానకినాథ్ బోస్ మరియు ప్రభావతి దేవి జన్మించినటువంటి సుభాష్ చంద్రబోస్ 1938 వ సంవత్సరం నుండి 1939 వ సంవత్సరం వరకు ఇండియన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసి ఇతను బ్రిటిష్ వారికి ఎదురండి అనేక పోరాటాలు చేశాడు స్వరాజ్య అనేటువంటి వార్తాపత్రికను కూడా ఇతడు స్థాపించాడు .ఇతడు ఆజాద్ హిందూ ఫౌజ్ అనేటువంటి ఒక సైన్యాన్ని స్థాపించి బ్రిటిష్ వారికి ఎదురు పోరాడినటువంటి గొప్ప సమరయోధుడు. ఇతడు 18 ఆగస్టు 1945 సంవత్సరం విమాన ప్రమాదంలో మరణించెను. అని పిల్లలకు వివరించారు. కాబట్టి పిల్లలు మీరు కూడా వారి బాటలో నడిచి మీరు అంతటివారు కావాలని చెప్పి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

### లోకేష్ పుట్టినరోజు సందర్భంగా అన్న వితరణ



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా నేడు బాపట్ల అన్న క్యాంటీన్ నందు అన్న వితరణ చేసిన నరేంద్ర వర్మ బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్. 441 రోజులుగా నిరంతరాయంగా కొనసాగు తున్న అన్న క్యాంటీన్. స్వర్గీయ నంద మూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు తెలు గుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా నిన్న 441 వ రోజు దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది.

### 25న మన ఊరికి మన శివన్న

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ఈ నెల 25నుండి మాజీ ఎమ్మెల్యే, దర్శి వైకాపా ఇంచార్జ్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మన ఊరికి మన శివన్న కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వ్యక్తి గత కార్యదర్శి సందిరెడ్డి నరేంద్ర తెలిపారు. రాజంపల్లిలోని ఆంజనేయస్వామి గుడిలో పూజలు నిర్వహిస్తారు. గ్రామంలోని వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పిస్తారు. అక్కడ నుండి ముండ్లమూరు మండలంలోని పులి పాడు వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దర్శి గడియార స్థంభం సెం టర్, కొత్త పాలెం వద్ద గల వై.ఎస్.ఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళ్ళు అర్పిస్తారు. పులిపాడు, బృందావనంలో ఎన్నికల ప్రచారంలో శివ ప్రసాద్ రెడ్డి పాల్గొంటారని తెలి పారు. వైకాపానాయ కులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.



# మాగుంట వర్సెస్ చెవిరెడ్డి

ప్రతిష్టాత్మకంగా మారుతున్న ఒంగోలు పార్లమెంట్
ఒంగోలు టిడిపి ఎంపి అభ్యర్థిగా మాగుంట రాఘవరెడ్డి
వైకాపా ఎంపి అభ్యర్థిగా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి
ఇప్పటికే వైకాపా అధిష్టానం తీరుతో మాగుంట కుటుంబంపై ప్రజల్లో సానుభూతి
గిద్దలూరు వైకాపా అభ్యర్థిగా చెగిరెడ్డి లింగారెడ్డి
నష్టనివారణలో భాగంగా ఎమ్మెల్యే బుర్రాను బాపట్ల జిల్లాలో అవకాశం
కందుకూరులో మహీధర్‌రెడ్డి వైపు ఆసక్తి అంటూనే అనిశ్చితి కొనసాగింపు
వైకాపా అభ్యర్థుల కోసం వెతుకులాట
జన బలం ఉన్న నేతలను బరిలో దించే పనిలో టిడిపి



**ఒంగోలు పార్లమెంట్ ప్రతిష్టాత్మకంగా మారింది.. వైకాపా కొత్త వ్యక్తులను పోటీలో దించేందుకు సిద్ధపడగా.. సిట్టింగ్ ఎంపి కుటుంబీకులు టిడిపి నుంచి పోటీకి రెడీగా ఉన్నారు. గిద్దలూరులో వైకాపా చేగిరెడ్డి లింగారెడ్డిని పోటీలో ఉంచాలని భావిస్తూనే.. కనిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే తన స్థానం కోల్పోవడంతో ఆయన్ను బాపట్ల జిల్లాకు పంపనుంది. ఇదే తరుణంలో నెల్లూరు పార్లమెంట్‌లో ఉన్న కందుకూరు సిట్టింగ్ ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి వైపు అధిష్టానం ఆసక్తి అంటూనే అనిశ్చితిని కొనసాగిస్తుంది. ఇలా ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పార్లమెంట్, అసెంబ్లీ సెగ్మెంట్లలో వైకాపా సార్వత్రిక ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులను వెతుకులాట లో ఉండగా టిడిపి మాత్రం జన బలం ఉన్న నేతలను బరిలో దించేందుకు సిద్ధంగా ఉంది.**

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ఒంగోలు పార్లమెంట్ స్థానానికి అభ్యర్థులను ఎంపికను టిడిపి, వైకాపా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. వైకాపా సిట్టింగ్ ఎంపిగా ఉన్న మాగుంట శ్రీనివాసులరెడ్డికి వైకాపా మరోసారి అవకాశాన్ని ఇచ్చేందుకు నిరాకరించిన వైకాపా అధిష్ఠానం అక్కడ నుంచి ఎవరిని పోటీలో ఉంచాలనే దానిపై మల్లగుల్లాలు పడుతుంది. ఈ తరుణంలో వై.వి.సుబ్బారెడ్డి, మద్దిశెట్టి వేణుగోపాల్, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్లను పరిశీలించి చివరకు చిత్తూరు జిల్లా చంద్రగిరి ఎమ్మెల్యేగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఒంగోలు ఎంపిగా పోటీ చేయించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అయితే ప్రస్తుత ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఆయన కుటుంబానికి ప్రకాశం జిల్లాతో విడదీయలేని సంబంధం ఉంది. వైకాపా టిక్కెట్ ఇవ్వకున్నా ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డిని ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకొచ్చి తెలుగుదేశం పార్టీ నుంచి రాఘవరెడ్డిని ఒంగోలు ఎంపి అభ్యర్థిగా పోటీ చేయించేందుకు రంగం సిద్ధమైంది. ప్రకాశం జిల్లాలో మాగుంట కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు ఉన్న తరుణంలో మాగుంట కుటుంబంలోని వ్యక్తి మరో సారి టిడిపి నుంచి పోటీ చేసిన వ్యతిరేక భావన ప్రజల్లో పెద్దగా కనిపించే పరిస్థితులు లేవు. అయితే ఇదే అంశం తమకు కలిసొస్తుందని వీటితో పాటు చెవిరెడ్డి ఈ ప్రాంత రాజకీయాలకు కొత్త కావడం వలన ఆదరణ లభిస్తుందనే కోణంలో వైకాపా నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి ఎంపి మాగుంట కుటుంబం ఏ పార్టీలో ఉన్న వారిని ప్రజలు ఒకే విధంగా సమాన స్థాయిలో ఆదరించుకుంటూ వచ్చారు. మరో వైపు వైకాపా అధిష్ఠానం మాగుంట కుటుంబానికి ఏ మేరకు రాజకీయంగా ప్రాధాన్యత ఇచ్చిందో గ్రహించిన ప్రజలు ఇప్పటికే మాగుంట కుటుంబంపై సానుభూతితో ఉన్నారు. వైకాపా అధిష్ఠానం మాగుంట కుటుంబాన్ని రాజకీయ ప్రాధాన్యత లేకుండా చేసేందుకు చేసిన కుట్రను జిల్లా వాసులు గ్రహించిన తరుణంలో రాబోవు ఎన్నికల్లో మాగుంట రాఘవరెడ్డి పోటీ చేస్తే ప్రజల ఆదరణ మాగుంట వైపే ఉండే అవకాశాలు అధికంగా ఉన్నాయి.

ఇదే సమయంలో వైకాపా అధిష్ఠానం అవలంభించిన విభజించు పాలించు విధానంతో 2024 ఎన్నికల్లో పోటీ చేయనని గిద్దలూరు సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రకటించిన తరువాత వైకాపాకు గిద్దలూరు నుంచి పోటీచేసే అభ్యర్థి కరువయ్యారు. దీంతో అక్కడ అనిశ్చితి నెలకొంది. గిద్దలూరులో ఏర్పడిన అనిశ్చితిని తొలగించేదుకు వైకాపా అధిష్ఠానం చెగిరెడ్డి లింగారెడ్డిని బరిలో దించేందుకు సిద్ధమైంది. కనిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌కు వైకాపా అధిష్ఠానం టిక్కెట్ నిరాకరించడంతో కనిగిరి వైకాపాలో అసంతృప్తి జ్వాలలు పెరిగాయి. దీంతో నష్టనివారణ చర్యలలో భాగంగా బుర్రాను బాపట్ల జిల్లాలోని ఓ నియోజకవర్గం నుంచి పోటీ చేయించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

నెల్లూరు పార్లమెంట్‌లోని కందుకూరు నియోజకవర్గం విషయంలో ఉత్కంఠ కొనసాగుతుంది. అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి తొలుత పోటీకి ఆసక్తిగా లేరనే సంకేతాలు వెలువడటం, వైకాపా అధిష్ఠానానికి ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి కొంత దూరం పెరిగిన నేపథ్యంలో వైకాపా అధిష్ఠానం కందుకూరులో బీసీ రాగం ఎత్తుకుంది. అందుకోసం కొందరు బీసీ నేతలను కందుకూరుకు ప్రతిపాదించిన వారు నిరాకరించడం, కొత్త నాయకులు ఎన్నికల బరిలో ఏ మేరకు నిలవగలరనే అంతర్మథనం వైకాపాలో నెలకొంది. కందుకూరు విషయంలో వైకాపా పెద్దలు తమ మదిలో ఉన్న బీసీ నేతలు పోటీకి సిద్ధమయ్యే వరకు అక్కడ అనిశ్చితిని కొనసాగిస్తూనే అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి వైపు ఆసక్తి అనే సంకేతాలు ఇస్తుండటంతో కందుకూరు విషయంలో వైకాపా అధిష్ఠానం ఒక నిర్ణయానికి వచ్చేందుకు మరికొన్ని రోజులు పట్టే అవకాశాలు ఉన్నాయి.







# తెలుగుదేశంతోనే ఎస్టీల అభ్యున్నతి

తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి
పర్చూరు ఇందిరాకాలనీకి చెందిన 40 కుటుంబాలు టిడిపిలో చేరిక
పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి - వైభవంగా లోకేష్ జన్మదినోత్సవ వేడుక
తెలుగు మహిళా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఏలూరి ముందస్తు పుట్టినరోజు వేడుకలు

పర్చూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీతోనే ఎస్టీల అభ్యున్నతి సాధ్యమవుతుందని, ఎస్టీల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో పర్చూరు ఇందిరా కాలనీకి చెందిన 40 ఎస్టీ కుటుంబాలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఆవిర్భావం నుంచి ఎస్టీలు వెన్నెముకగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఎస్టీలను ఆర్థికంగా రాజకీయంగా అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనన్నారు. ఎస్టీల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేసేందుకు మేనిఫెస్టో రూపొందించిందన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ఎస్టీ లందరికీ పక్కా ఇండ్లు నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపడతానన్నారు. ఎస్టీల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రానున్న తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

**ఏలూరి సమక్షంలో వాలంటీర్లు చేరిక**

ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో పర్చూరుకు చెందిన ముగ్గురు వాలంటీర్లు దామచర్ల నాగరాజు ,మూకిరి కోటేశ్వరరావు, కుంభ రాజాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే ఏలూరి వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అలాగే మరో 35 కుటుంబాలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో దామచర్ల లింగేశ్వరరావు, దామచర్ల నాగరాజు, జయంపు రమణయ్య, రావూరి నాగరాజు, రావూరి రామాంజనేయులు, ఏకశిరి కలగయ్య, రావూరి ఏడుకొండలు, పాలపర్తి కోటేశ్వరరావులతో పాటు పార్టీలో చేరారు.

**ఘనంగా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు ఎమ్మెల్యే ఏలూరి ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ నేత నారా లోకేష్ భావితరాల ఆశాజ్యోతి అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి అందరికీ కుటుంబ పెద్దగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారన్నారు. నేటి తరం యువతకు లోకేష్ ఒక రోల్ మోడల్ గా నిలిచారన్నారు.

**ముందస్తుగా ఏలూరి జన్మదినోత్సవ వేడుకలు**

తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా మార్టూరు తెలుగు మహిళా ఆధ్వర్యంలో జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయానికి మార్టూరు మండల పరిధిలోని తెలుగు మహిళలు పెద్ద ఎత్తున హాజరై కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా అధ్యక్షురాలు రమాదేవి పార్లమెంటు మహిళా అధికార ప్రతినిధి రాధా, విజయరుక్మిణి, భూలక్ష్మి, ఝాన్సీ, ముంతాజ్ సుజాత నాగలీల, కుమారి మరియమ్మ సుజాత తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



రేపల్లె, మేజర్‌న్యూస్: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్ అని, లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. అనంతరం కేకును కత్తిరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు టీడీపీ నాయకులు మాట్లాడుతూ లోకేష్ యువగళం పాదయాత్ర తో వైసీపీ ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టాయాని అన్నారు. యువగళంతో ముఖ్యమంత్రి జగన్ పాలనలో జరుగుతున్న అరాచకలను చూపి, రాష్ట్ర ప్రజలను చైతన్యము చేశారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పై ప్రజాస్వామ్య బద్ధంగా లోకేష్ దండ యాత్ర చేశారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ చరిత్ర సృష్టించనుందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనగాని శివ ప్రసాద్, పంతాని మురళీ, సుబ్రహ్మణ్యం, ఏడుకొండలు, కొలసాని రాము, రవి, జీవి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రక్త దాతలే నిజమైన ప్రాణదాతలు



పామూరు, మేజర్‌న్యూస్: రక్తదానం చేసిన దాతలే నిజమైన ప్రాణదాతలని టిడిపి యువ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నేతృతంలో కనిగిరి టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి సామాజిక బాధ్యతగా రక్తదానం చేయడం ప్రశంసనీయం అన్నారు. ఆపదలో ఉన్నవారికి అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతో అవసరం అన్నారు. స్వచ్ఛందం గా ముందుకు వచ్చి రక్తదానం చేసిన దాతలను అభినందించారు.

## అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది



పామూరు, మేజర్‌న్యూస్: అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం పురస్కరించుకొని కనిగిరిలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బొల్లా నరసింహారావు మాట్లాడుతూ రక్తదాన శిబిరం మహోన్నతమైందన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్నారు. మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం పట్ల టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు బొలా నరసింహారావును అభినందించారు.

## నేడు దర్శిలో మాగుంట పర్యటన

దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలు యం.పి మాగుంట శ్రీనివాస రెడ్డి తనయుడు, యువనేత మాగుంట రాఘవ రెడ్డి దర్శిలో బుధవారం పర్యటిస్తారని కౌన్సిలర్ విసి రెడ్డి తెలిపారు. కురిచేడు రోడ్డులోని ఎన్. ఎస్‌పి కాలువ వద్ద నుండి బైక్ ర్యాలీ లో ఆయన పాల్గొంటారని తెలిపారు. ఈ ర్యాలీ కొత్త పాలెం వరకు జరుగుతుంది అన్నారు. అనంతరం కార్యకర్తలు, నాయకులు, మాగుంట అభిమానులతో సమావేశం అవుతారని వి.సి.రెడ్డి తెలిపారు.

# రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్: మాజీ ఎమెల్యే పాపారావు





దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రం విభజన సమయం నాటికీ లోటు బడ్జెట్‌లో ఉన్నా చంద్రబాబు అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తే జగన్ సి.యం అయిన తర్వాత దోచుకోవటమే లక్ష్యంగా పెట్టు కొని వ్యవస్థలు అన్నిటిని నాశనం చేసాడని మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. తెలుగు యువత అధ్యక్షులు పుల్లలచెరువు చిన్నా, ఉపాధ్యక్షులు కల్లూరి సుబ్బు, వీరనాగిరెడ్డి, అధికార ప్రతినిధి గుర్రం బాలకృష్ణ, మారం శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ను ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా దర్శిలోని గడియార స్థంభం సెంటర్ వద్ద ముందుగా ఎన్టీఆర్, నారపుశెట్టి శ్రీరాములు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్, పులిహోర పంపిణీ చేశారు. అనంతరం సాయిబాబా వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, తెలుగు మహిళా అధికార ప్రతినిధి శోభారాణి, కార్యదర్శి సంగా తిరుపతి రావు, బీసీ కార్యనిర్వాహక కార్యదర్శి బెల్ల శ్రీను, క్లస్టర్ నారపుశెట్టి మధు, ఐటిడిపి ఛాంపియన్ సందు రామయ్య, కౌన్సిలర్లు దారం సుబ్బారావు, దత్తు, రంగా, దినకర్, రామగిరి, పార్టీ నాయకులు శేఖర్ పంతులు, గాలెయ్య, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు చాతరాసి కొండయ్య, ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు పసుపులేటి చిరంజీవి, నాయకులు పుప్పాల పాపారావు, తెలుగుదేశం, జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఏలూరి



మార్టూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు చేతుల మీదుగా ఆవిష్కరింపబడినది. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ రజక సాధికార సభ్యులు పోలూరి సింగయ్య మాట్లాడుతూ ముందుగా సాంబశివరావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి మా రజకులకు తెలుగుదేశం పార్టీ గవర్నమెంట్‌లో పార్టీ తరఫునుండి ఆదరణ పథకం ద్వారా కార్పొరేషన్ లోన్ ఇచ్చి రజకులను ఎంతగానో ఆదరించారని, అలానే రానున్న కాలంలో రజకులకు అండగా ఉండి రజకులను అభివృద్ధి పథంలో తీసుకువస్తారని అలానే రజకులకు సంబంధించిన కుంటలకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మెల్యే సాంబశివరావునీ కోరారు. స్పందించిన ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల రజక సంఘం నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



కొల్లూరు, మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ప్రతి గ్రామంలోప్రజల వద్దకునాణ్యమైన వైద్యసేవలు అందించాలని లక్ష్యంతోఈరోజు ఈపూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కొల్లూరుపిహెచ్‌సి వైద్యులుడాక్టర్ సుష్మ మరియు స్పెషలిస్ట్ డాక్టర్స్ బుచ్చిబాబు, సాంబశివరావు,వంశీ చరణ్ పాల్గొని ప్రజలకువైద్య సేవలు అందించి, టెస్టులు నిర్వహించిఉచితంగా మందు లుఅందించడం జరిగింది.క్యాంపు నందు 267 మంది ప్రజలుపాల్గొనడం జరిగింది. వైద్య ఆరోగ్య శాఖ డీపీఎంవో డాక్టర్ రోహిణి క్యాంప్ ని విసిట్ చేసి వైద్య సేవలు పర్యవేక్షించారు.వైద్య సిబ్బంది ఏ ఎన్ ఎమ్, ఎంఎల్ హెచ్ పీ,ఆశ వర్కర్లు, సూపర్వైజర్స్104 సిబ్బంది, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం



బాపట్ల, మేజర్‌న్యూస్: ట్రాఫిక్ నిబంధనలపట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకుని రహదారి భద్రతను పాటించి సురక్షిత ప్రయాణం కొనసాగించి క్షేమంగా గమ్యం చేరాలని బాపట్ల మోటారు వాహన తనిఖీ అధికారి డిబివి రంగారావు అన్నారు. మంగళవారం 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా మంగళవారం బాపట్ల పురపాలక సంఘం కౌన్సిల్ హాల్లో వార్డు వాలంటీర్లు సచివాలయ సిబ్బందికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మోటారు వాహన తనిఖీ అధికారి చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమంలో రంగారావు మాట్లాడుతూ ఈనెల 20 నుండి ఫిబ్రవరి 19 వరకు రహదారి భద్రత మాసో ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణాలు కొనసాగించాలన్నారు. పరిమిత వేగంతో ప్రయాణించి సురక్షితంగా గమ్యం చేరాలన్నారు. అతివేగంగా ప్రయాణించి ప్రాణాలు పోగొట్టుకొనే దుస్థితి తెచ్చుకోవద్దన్నారు. కోట్లు వెచ్చించినా పోయిన ప్రాణం తిరిగి రాదన్నారు. రహదారిపై ప్రయాణించే సమయంలో క్షణం క్షణం అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రధానంగా వార్డు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించడం వారి విధుల్లో ఒక భాగంగా చేపట్టాలన్నారు. ప్రధానంగా మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదం బారిన పడితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి వారికి కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆటోల్లో సైతం పరిమితికి మించి ప్రయాణికులు ప్రయాణించి ప్రమాదాలకు గురికా వద్దన్నారు. ప్రధానంగా యువకులు పరిమిత వేగంతో ప్రయాణించి సురక్షితంగా గమ్యం చేరాలన్నారు. అవగాహన కార్యక్రమంలో సహాయ మోటారు తనిఖీ అధికారి బి .కిషోర్ బాబు, రహదారి భద్రత వైద్యులు నరేంద్ర, వార్డ్ వాలంటీర్లు, సచివాలయ ,మోటార్ వాహన తనిఖీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్కచెల్లెమ్మలకు నాలుగో విడత వైయస్సార్ ఆసరా



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాట సంపూర్ణంగా నెరవేరుస్తూ నాలుగో విడత వైయస్సార్ ఆసరా అందిస్తున్న రూ.6,394.83 కోట్లతో కలిపి వైఎస్సార్ ఆసరా క్రింద మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ.25,571 కోట్లు బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి ఆదేశాల మేరకు ఖాజీపాలెం గ్రామ సచివాలయం వద్ద డ్వాక్రా మహిళలు యానిమేటర్లు సొసైటీ అధ్యక్షులు దేవేంద్ర రాజు ఖాజీపాలెం గ్రామ సర్పంచ్ కుంతం అనూష ప్రసన్న రాజు ఆధ్వర్యంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆద్వర్యం లో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి కేక్ కట్ చేసి నారా లోకేష్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## 25 నుండి 28 వరకు శ్రీరామ నామ స్మరణ కోటి మహోత్సవాలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపం చాయతీ పరిధిలోని అద్దేపల్లి రామనామ క్షేత్రంలో ఈనెల 25వ తేదీ నుండి 28 వరకు 73వ శ్రీరామ నామ స్మరణ కోటి మహో త్సవములు నిర్వహించబడతాయని శ్రీరామ నామ స్మరణ ఆధ్యాత్మిక సంఘం అధ్యక్షులు కొన్నిపాటి భాస్కర రావు మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు రామ రామ సప్తాక్షరి నామ పతావిష్కరణ సంఘం అధ్యక్షులు ఆవిష్కరించనున్నారని తెలిపారు. ప్రతిరోజు ప్రభాత సేవ నగరోత్సవం, హరికథ కాలక్షేపం, కోలాటం,భక్తి గీతాలు నిర్వహించబడతాయని ఆయన తెలిపారు.28వ తేదీ రాత్రి సమాధానం కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భాస్కరరావు కోరారు.

# పోరాటాలదే అంతిమ విజయం

**జన విజ్ఞాన వేదిక నాయకులు మాలకొండరెడ్డి**



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రపంచంలో ఎక్కడైనా సరే పోరాటం మాత్రమే విజయం సాధించగలదని పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న మహనీయుల సూక్తిని అంగన్‌వాడి పోరాట నిరూపించిందని ఆంధ్ర ప్రదేశ్ జనవిజ్ఞాన వేదిక నాయకులు ఒంటిపెంట మాలకొండ రెడ్డి తెలిపారు. వెలిగండ్ల మండల కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగనవాడి పోరాటాల సాధన సభ జరిగింది. ఈ సభకు వై.రాధమ్మ ముక్కు మహాలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీరు మాట్లాడుతూ 42 రోజులపాటు సుదీర్ఘ సమ్మె చేసి అనేక పోరాటాలు నిర్వహించి ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచినటువంటి ఘన చరిత్ర అంగనవాడి పోరాటాలకు దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ యంత్రాంగం అనేక భ్రమలు పెట్టినప్పటికీ ఎక్కడ కూడా ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలకు తావివ్వకుండా మొక్కవోని దీక్షతో ఉద్యమాలు చేయడం భవిష్యత్తు తరాలకు దిక్సూచి అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగిస్తూ అనేక నిర్బంధాలను ప్రతిఘటలను ఎదిరించి అనేక సమస్యలు ఎదుర్కొని హక్కులు సాధించుకొనుటకు మొక్కవోని దీక్షతో నిలబడినటువంటి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్‌కు ఈ సందర్భంగా ఉద్యమ అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ఎస్ మాలాంటి చట్టాలను ప్రయోగించిన ఉద్యోగాలను తొలగిస్తామని బెదిరించిన ఎలాంటి బెదిరింపుకు లొంగకుండా విజయం సాధించేంతవరకు పోరాడినటు వంటి ఘనత అంగనవాడి వర్కర్స్‌దని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఊస వెంకటేశ్వర్లు కొనియాడారు. సిఐటియు ఆధ్వర్యంలో అనేక ప్రజా సంఘాలను కూడగట్టి అనేక ఉద్యమాలు అంగనవాడి పోరాటాలకు అండగా జరిగాయని సిఐటియు నాయకులు తిరుపతి రెడ్డి అన్నారు. 42 రోజులపాటు సిడిపిఓ కార్యాలయం ఎదుట ఆందోళనకు నాయకత్వం వహించిన నాయకులకు రాయల మాలకొండయ్య ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్లు సోమ వెంకటలక్ష్మి, రెడ్డెం తిరుపతమ్మ, ఎం.పార్వతి, సుధారాణి, దమ్ము పద్మావతి, సిహెచ్ రఫియా, పెద్దక్క శారద, విజయలక్ష్మి సరస్వతి, ఆదిలక్ష్మితోపాటు వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**బిజేపిలోకి చేరిన రామ్‌నగర్, అన్నవరప్పాడు మహిళలు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బిజేపి అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం యోగయ్య యాదవ్ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు పి.వి శివారెడ్డి సమక్షంలో రామ్ నగర్, అన్నవరప్పాడు మహిళలు బిజేపి తీర్థం పుచ్చుకున్నారు. డి. శ్రీలక్ష్మి, విజయరావు, లత ఆధ్వరంలో అనేక మంది మహిళలు పార్టీలో చేరారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యోగయ్య యాదవ్ పిలుపునిచ్చారు. బిజేపితోనే దేశం సుభిక్షం అన్నారు. మోడీ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. భవిష్యత్తులో కూడా ఏపీలో బిజేపి పుంజుకుంటుందని అన్నారు. బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని క్యాడర్‌కు యోగయ్య యాదవ్ పిలుపునిచ్చారు.

# దిగొచ్చిన జగన్ సర్కార్...

**ఫలించిన అంగన్‌వాడీల పోరాటం**

**సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నెల్**

**ఒంగోలులో అంగన్‌వాడీలు సంబరాలు, విజయోత్సవ ప్రదర్శన**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంగన్‌వాడీల పోరాటం ఫలించింది. సమస్యల పరిష్కారానికి జగన్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నెల్ ఇచ్చింది. దీంతో అంగన్‌వాడీలు సమ్మె విరమించి, సంబరాల్లో మునిగిపోయారు. ఒంగోలులో ప్రకాశం భవనం వద్ద అభినందన సభ, విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ నాయకులు కె.హేమేమో అధ్యక్షత వహించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్స్ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం ఏరుకు అంగన్వాడి వర్కర్స్ సుదీర్ఘ పోరాట ఫలితంగా అంగన్వాడి సమస్యల పరిష్కారానికి చూపిందే అంగనవాడి డిబ్యాండ్లు ఏవైతే ఉన్నాయో డిమాండ్లు రెండు, మూడు రోజుల్లో జీవో రూపంలో ఇస్తామని అలాగే ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచుతామని, అట్లాగే ప్రమోషన్‌లో, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పడం జరిగింది. అలాగే డిమాండ్లు పరిష్కారంలో పూర్తిస్థాయిలో పరిష్కారం చేస్తాను హామీ ఇవ్వడం జరిగింది. అందుకని ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ సమ్మె విరమించి విధుల్లోకి వెళ్తున్నామని తెలియజేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, ఏఐటిసియు జిల్లా సీనియర్ నాయకులు ఎస్‌డి సర్దార్, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు, ఎం. సాయినాథ్, టిఎన్‌టియుసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారావు, ఐఎన్‌టియుసీ జిల్లా అధ్యక్షులు ఉంగరా శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నాగసాయి లక్ష్మి మద్దతు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, ఐద్వా జిల్లా కార్యదర్శి కె రమాదేవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పి. కల్పన, కోశాధికారి కెవి సుబ్బమ్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి. మహేష్, నగర ఉపాధ్యక్షులు జి. రమేష్, ఎస్‌డి హుస్సేన్, అంగనవాడి ఒంగోలు ప్రాజెక్టు లీడర్స్ పి. ప్రశాంత్, కుమారి, కె. హేమీమా, సిహెచ్ జ్యోతి, సంధ్యారాణి, రాజేశ్వరి, కే. శ్రీదేవి, పద్మ, నిర్మల నాగేంద్రం, శేషమ్మ, మహాలక్ష్మి, శోభ, ప్రసన్న గౌస్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు అండ నారా లోకేష్

దొనకొండ, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు అన్నారు మంగళవారం దొనకొండ మండల పార్టీ అధ్యక్షుడు నాగులపాటి శివ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా అనేక పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారన్నారు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. నిరంతరం ప్రజా సమస్యలకే తపించే వ్యక్తి నారా లోకేష్ అన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని దేవుని మనస్ఫూర్తిగా ప్రార్థించామన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**జన్మదిన కేక్ కట్ చేసిన వేమూరి రామయ్య**



పీసిపల్లి, మేజర్‌న్యూస్: టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో మంగళవారం టిడిపి మండల అధ్యక్షులు వేమూరి రామయ్య కేక్ కట్ చేసి తినిపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఏనుగంటి శ్రీను, ములకా నాగేశ్వరరావు, ఏనుగంటి నాగేంద్రబాబు, కోమటిగుంట్ల వీరయ్య, ఉండెల పిచ్చిరెడ్డి, మూలె సత్తిరెడ్డి, కనపర్తి శాంసన్, భైరబోయిన రత్నం యాదవ్, పరిమి శర్మ, నెలకుర్తి వీరనారాయణ, నెలకుర్తి మాల్యాద్రి, ముప్పూరి మాల్యాద్రి, నెలకుర్తి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# వెల్లిగండ్లలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో వెలిగండ్ల గన్నవరం సచివాలయ పరిధిలో ఎంపీడీవో తాతపూడి సుకుమార్ పర్యవేక్షణలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం మంగళవారం జరిగింది. సందర్భంగా ఎంపీడీవో సుకుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల గురించి డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నవశకం నాయకుడు లోకేష్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: యువగళం రథసారధి, నవశకం నాయకుడు నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను మండల టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సెంటర్‌లో గల ఎన్.టి.ఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కూరపాటి శ్రీను, మాజీ అధ్యక్షులు సోమే పల్లి శ్రీను, శంకరాపురం, వేముల, వేముల బండ సర్పంచ్లు కూరపాటి నారాయణ స్వామి, గజ్జెల సుబ్బారెడ్డి, కొండయ్య, జిల్లెల ముడి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో కేక్ కట్ చేసి టీడీపీ నాయకులు తినిపించుకున్నారు. యువనేత నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి పందీటి రజినీబాబు, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, టీడీపీ కౌన్సిలర్లు బిల్లా రమేష్ యాదవ్, బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు గుర్రం దానియేలు, మైనార్టీ అధ్యక్షులు షేక్ అహ్మద్ బాషా, పార్లమెంట్ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి బోయిలపల్లి కిషోర్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ పెద్ద మస్తాన్, టీడీపీ సీనియర్ నాయకులు గుంటక కొండయ్య యాదవ్, రాయప్రోలు సుబ్బరాయశర్మ, మాజీ సర్పంచులు వలపపూరి ప్రసాద్, బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్, కాపు నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య, ఎలిశెట్టి వెంకటప్ప, బొజ్జా రంగనాధ్, మైనార్టీ నాయకులు షేక్ జాఫర్, బద్రి బాషా, జి.ఎం.వలి, దూదేకుల సయ్యద్ మియా, ఖాసీంవలి, బీసీ నాయకులు కుసుమాల మహానంది యాదవ్, వేములపాటి చంటి, గిద్దలూరు మద్దిలేటి, కంచర్ల కిరణ్ గౌడ్, ప్రసాద్, గువ్వల రంగనాయకులు, గోళ్ళ విష్ణు, రాబర్ట్, మద్దిలేటి, మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

## - రక్తదానం చేసిన ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 41వ జన్మదినం వేడుకలు టీడీపి ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా టీడీపి వ్యవస్థాపకులు



మాజీ సీఎం ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నారా లోకేష్ జన్మదినం సంధర్భంగా జనసేన పార్టీ జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి వరికూటి నాగరాజు, టీడీపి శ్రేణులతో కలిసి భారీ కేకును







కట్ చేశారు. మాజీ ఎమ్మెల్యే, కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్, జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరానికి టీడీపీ శ్రేణులతో పాటు యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఉగ్రనరసింహారెడ్డి అభినం దించి ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జారీచేసిన సర్టిఫికెట్లతో పాటు ప్రత్యేక బహుమతులను పంపిణీ చేశారు.రక్తదానానికి పిలుపునిచ్చిన వెంటనే లోకేష్ పై ఉన్న అభిమానంతో 191 మంది పార్టీ శ్రేణులు, యువత, అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేయడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మండల పార్టీ అధ్యక్షులు ఎస్.తిరుపతిరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, ఎమ్.వెంకటరెడ్డి, నాయకులు బేరి పుల్లారెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, ఎన్.సాంబయ్య, గుడిపాటి ఖాదర్, షేక్ షరీఫ్, తిరుపాలు, బాలబాబు, కె.సురేష్, అరుణ, వాజిదా, తులసి, పార్వతి, నారాయణమ్మ పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

## - కేక్ కట్ చేసిన పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు ఆధ్వర్యంలో మంగళవారం లోకేష్ జన్మదిన వేడుకలు



పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జరిగాయి. కార్యక్రమానికి టిడిపి నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. సమిష్టిగా పని చేసి రానున్న ఎన్నికల్లో టిడిపి జెండాను ఎగుర వేద్దాం అని పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, మార్నేని రామకృష్ణ, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్, ఖాజా రంతుల్లా, దేవరపు మాల్యాద్రి, గుత్తి మహేష్, హజరత్, మండ్లా రమణయ్య, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రమణమ్మ, ఓరుగంటి సుబ్బమ్మ, పత్తు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.





# వేడుకగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను కందుకూరులోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ, నారా లోకేష్ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో యువతకు ఐకాన్ గా నిలిచారని అన్నారు. చిన్న వయసులో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి, మారుమూల పల్లెల్లో సైతం భారీ ఎత్తున సిసి రోడ్లు నిర్మించారని గుర్తు చేశారు. యువగళం పేరుతో ఆయన చేసిన సుదీర్ఘ పాదయాత్ర, రాష్ట్ర రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. కార్యకర్తలను కాపాడుకునే విధంగా, వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్న ఆలోచన నారా లోకేష్ మదిలో నుంచి వచ్చిందేనన్నారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా నాగేశ్వరరావు ఆర్థిక సహకారంతో 15 మంది చిరు వ్యాపారులకు తోపుడుబండ్లను అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిది బెజవాడ ప్రసాద్, షేక్ మున్నా, చుండూరి శీను, షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు.

# బీసీల నమ్మకద్రోహి జగన్



## - పథకాలు లేవు... రుణాలు రావు
## - రాబోయే ఎన్నికల్లో మా సత్తా ఏంటో చూపిస్తాం
## -జయహెూ బీసీ.. కార్యక్రమంలో నేతల గర్జన

కందుకూరు, మేజర్‌న్యూస్: మా ఓట్లతో గద్దెనెక్కి, ఎన్నికలయ్యాక మా వెన్నుముక విరిచేస్తావా ? మా ఓట్లు మీకు కావాలి, పదవులకు మాత్రం పనికిరామా ? మమ్మల్ని ఏం ఉద్ధరించావని మరోసారి నీకు ఓటు వేయాలి ? ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చి, తర్వాత మమ్మల్ని నట్టేట ముంచుతావా ? ఈసారి మా సత్తా ఏంటో చూపిస్తాం. రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని మట్టికరిపించి, నిన్ను ఇంటికి పంపిస్తాం... అంటూ బీసీ నేతలు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు.





తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు కందుకూరులోని పార్టీ కార్యాలయంలో జయహెూ బీసీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈసందర్భంగా టిడిపి ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక 75 మందికి పైగా బీసీలు హత్యకు గురయ్యారని, వేలాదిమంది పై దాడులు జరిపి, తిరిగి వారిపైనే అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 16 యూనివర్సిటీలు ఉంటే తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో వైస్ ఛాన్స్ లర్ పదవులు వివిధ వర్గాలకు సమానంగా కేటాయించారని గుర్తు చేస్తూ వైసీపీ ప్రభుత్వంలో 15 మందిని ఒకే సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించారని అన్నారు. ప్రభుత్వానికి సలహాదారులుగా నియమించడానికి కూడా బీసీలు పనికిరారా అని ప్రశ్నించారు. కందుకూరు నియోజకవర్గంలో ప్రధానమైన ఏఎంసీ చైర్మన్, మాలకొండ దేవస్థానం చైర్మన్ పోస్టులను గతంలో బీసీలకు కేటాయించిన విషయాన్ని కూడా నాగేశ్వరరావు గుర్తు చేశారు. తెలుగుదేశం, వైసిపి ప్రభుత్వాల పనితీరును పోల్చి చూసుకొని, ఎవరి హయాంలో బీసీలకు మేలు జరిగిందో గమనించాలని నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్ ,గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు మాట్లాడారు. బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు మాట్లాడుతూ, ఒక్క తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మాత్రమే బీసీలకు మేలు జరిగిందన్నారు. రాజకీయ పరంగా, పథకాల పరంగా చంద్రబాబు నాయుడు బీసీలకు పెద్దపీట వేసారని, ఆ విషయాన్ని ప్రతి బీసీ సోదరుడు గమనించాలని సూచించారు. మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే బీసీల బతుకులు బాగుపడతాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వరరావును అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేలా బీసీలంతా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, బీసీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజేష్‌కార్యాలయంలో ఘనంగా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు

కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ నెల్లూరు



పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకులు ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్‌నుకట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఒలింపియాడ్ లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

కందుకూరు,మేజర్‌న్యూస్: పట్టణంలోని కోటారెడ్డి నగర్ లో ఉన్న శ్రీ చైతన్య హైస్కూల్లోని 44 మంది విద్యార్థిని,విద్యార్థులు జాతీయ స్థాయి లో నిర్వహించిన ఒలింపియాడ్ లెవల్ -2 నాలెడ్జి అసెస్మెంట్ టెస్ట్ పరీక్షల్లో ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపల్ బి.సురేష్ తెలిపారు. వీరిలో నలుగురు విద్యార్థులలో 8వతరగతి విద్యార్థి జి.బాలాజి శివ విగ్నేష్ 1000 రూపాయులు, 8వ తరగతి విద్యార్థిని అఫ్రా 1000, 7వ తరగతి విద్యార్థి కె.రిషికేశ్ 1000, 6వ తరగతి విద్యార్థి బి.వి.ఆర్ వైష్ణవ్ 1000 లు నగదు బహుమతి మరియు గోల్డ్ మెడల్స్ , మెరిట్ సర్టిఫికెట్స్ పొందారు. మిగిలిన వారు గోల్డ్ మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్స్ పొందారు. బహుమతులు పొందిన విద్యార్థిని,విద్యార్థులను ఆర్ఐ అనిల్ కుమార్, కో ఆర్డినేటర్ శ్రీనివాసులు,ప్రిన్సిపల్ బి.సురేష్, డీన్ జి.బ్రహ్మయ్య, సి క్యాంపస్ ఇంచార్జ్ రవి, టీచర్లు అభినందించారు.



# జయహో బీసీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



## – మాజీమంత్రి నక్కా ఆనందబాబు

వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గం పరిధి లోఈనెల 27,28 తేదీలలో జరిగే "జయహో బీసీ" కార్యక్రమంను విజయవంతం చేయాలని మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు తెలిపారు. మంగళవారం వేమూరు గ్రామంలోని వేమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గంలో జరిగే "జయహో బీసీ" కార్యక్రమంను విజయవంతం చేయాలనీ వేమూరు నియోజకవర్గంలోని బీసీ నాయకులకు తెలిపారు.జనవరి 4 వ తేదీన జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జయహో బీసీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే బాపట్ల పార్లమెంటు పరిధిలో వేమూరు నియోజక వర్గంలో జయహో బీసీ సభలు పెడతున్నామన్నారు. దీనిలో భాగంగా వేమూరు నియోజకవర్గ మండలాల వారీగా జయహో బీసీ కార్యక్రమం ను విజయవంతం చేయాలన్నారు. ఈనెల 27 వతేది శనివారం భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు గ్రామంలో ప్రారంభమవుతుందన్నారు.టీడీపీ పుట్టిందే బీసీల కోసం.ఎన్టీఆర్ పార్టీ పెట్టకముందు బీసీల్లో సామాజిక, ఆర్థిక, రాజకీయ ఎదుగుదల లేదన్నారు. టీడీపీ ఏర్పడక ముందు బీసీలు పెత్తందారీ విధానానికి లోనయ్యేవారని, బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగితే పెత్తందారులకు రాజకీయ మనుగడ ఉండదన్న భావన ఉండేదన్నారు. ఈ ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరగిందని జగన్ రెడ్డి స్వార్థం కోసం పనిచేస్తుంటే, చంద్రబాబు నాయుడు సమాజం కోసం పని చేస్తున్నారని ఆనంద బాబు అన్నారు. బీసీలు టీడీపీ వెంట ఉన్నారనే అక్కసుతో జగన్ రెడ్డి బీసీలపై దండయాత్ర చేస్తున్నాడన్నారు. సబ్ ప్లాన్ నిధుల దారిమళ్లింపు, ఆదరణ పథకాలను రద్దు చేసిన జగన్‌రెడ్డి బీసీ ద్రోహి అని పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే బీసీల అభివృద్ధి,టీడీపీని రక్షించుకోవాల్సిన భాధ్యత బీసీలదేనన్నారు. తొలుత తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి జన్మదిన వేడుకలనుఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు మాజీమంత్రి ఆనందబాబు అందించారు.ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ విజయబాబు, డాక్టర్ చందోలు పృధ్విలత, తూనుగుంట్ల సాయిబాబా, డాక్టర్ కనగాల మధుసూధన ప్రసాద్,బట్టు మల్లికార్జునరావు, వాకా శేషుబాబు, యడ్ల జయశీలరావు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలలోని నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జయహో బీసీ గర్జనకు బ్రహ్మారథం పట్టిన బీసీ నాయకులు





పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని దేవరాజుగట్టు గ్రామంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ, యర్రగొండ పాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు, వివిధ బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు. బీసీలకు జగన్మోహన్‌రెడ్డి 56కార్పొరేషన్లు తెస్తామని చెప్పి కార్పొరేషన్లలో నిధులు లేకుండా చేసిన ఘనుడని నాయకులు అన్నారు. బీసీలకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లోనే న్యాయం జరిగిందని, మరలా చంద్రబాబు ప్రభుత్వంలోనే వారికి న్యాయం జరుగుతుందని తెలిపారు.

కార్యక్రమం అనంతరం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు, పెద్దారవీడు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో క్రీడాకారులు సత్తాను చాటాలి

## మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్ దినేష్ కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వివిధ క్రీడా పోటీలలో జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించే దిశగా ప్రకాశం జిల్లా విద్యార్థులు ముందుండాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ అభిలాషించారు. జాతీయ స్థాయిలో కాశ్మీర్లోని గుల్మర్గ్‌లో జరిగిన కార్లింగ్ ఛాంపియన్ షిప్ 2023-24 పోటీలలో ఒంగోలు పివిఆర్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినులు ఒక రజత, 5 కాంస్య మెడల్స్ సాధించి వచ్చిన సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయురాలు ఝాన్సీదేవి విద్యార్థులతో కలిసి ప్రకాశం భవనంలో మంగళవారం కలెక్టర్ అభినందనలు అందుకున్నారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన



విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. తదుపరి గోల్డ్ మెడల్ సాధించే విధంగా సాధన చేయాలని సూచించారు. విద్యార్థులు ధాత్రి, ఫాతిమా, శుభ రత్నం, శ్రీలక్ష్మి, జోషిత, మమత, వి. శ్రీలక్ష్మి కలెక్టర్‌ను కలిశారు.

# ఎన్టీఆర్ భవన్‌లో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

## బర్త్ డే కేక్‌ను కట్ చేసిన దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని ఒంగోలు అసెంబ్లీ కార్యాలయంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పాల్గొని బర్తడే కేక్ కట్ చేసి నారా లోకేష్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, తెలుగు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం లోకేష్ : గరికపాటి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని యువతకు మాజీ మంత్రి, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ ఆదర్శం అని దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ సోదరుడు గోపి అన్నారు. దర్శిలో జనసేన ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన, టీడీపీ అభిమానులు మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దొనకొండ మండల యువ నాయకులు వెంకన్న చౌదరి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసిశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్న ఒక తెలుగుదేశం పార్టీకే సాధ్యమన్నారు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీనీ గెలిపించాలన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తైన ప్రభుత్వ భవన నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ దినేష్‌కుమార్ మండల అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పూర్తయిన ప్రభుత్వ ప్రాధాన్య భవనాలను ఈ నెల 31వ తేదీలోపు ప్రారంభించి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్య భవనాలైన సచివాలయాలు, ఆర్.బి.కె.లు, హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలు పూర్తి అయి సంబంధిత శాఖలకు అప్పగించిన వాటిని స్థానిక ఎం.ఎల్.ఏ., ఇతర ప్రజా ప్రతినిధులతో ప్రారంభించాలన్నారు. కొత్త ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన చెప్పారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించాలన్నారు. జగనన్న ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులకు పట్టాలు మంజూరు





చేసినప్పటికీ వారు నిర్మాణాలు ప్రారంభించకపోతే భవిష్యత్తులో ఫ్రీహోల్డ్ అవకాశాన్ని నష్టపోతారని స్పష్టం చేశారు. ఈ విషయాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా ఎస్.సి., ఎస్.టి. కుటుంబాలకు 100 రోజుల పనిదినాలను కచ్చితంగా కల్పించాలన్నారు. ఉపాధిహామీ పనులలో హౌసింగ్‌కు సంబంధించి 90 రోజుల పనిదినాలను లబ్ధిదారులకు కచ్చితంగా కల్పించాలన్నారు. స్థానిక నీటి వనరులను జలజీవన్ మిషన్కు అనుసంధానం చేసి ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జలజీవన్ మిషన్ క్రింద ప్రారంభించిన అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా జి.ఎస్. డబ్ల్యు.ఎస్., జగనన్న స్వచ్ఛ సంకల్పం, స్వమిత్వ, ఫ్రైడే-డ్రైడే, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్థక శాఖ, జగనన్న పాలవెల్లువ, కుల గణన, వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర, జీవనోపాధి వంటి అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఓ. వెంకటేశ్వర్లు, జడ్పీ సి.ఈ.ఓ. జాలిరెడ్డి, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. మర్ధన్ అలీ, హౌసింగ్ పి.డి. పేరయ్య, డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, వ్యవసాయ శాఖ జె.డి. శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ జె.డి. బేబీ రాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గ్లోరియా, ఉద్యానవన శాఖ అధి కారి గోపీచంద్, పంచాయతీరాజ్ ఎస్.ఈ. కొండయ్య, ఇరిగేషన్ ఎస్.ఈ. లక్ష్మా రెడ్డి, జి.ఎస్. డబ్ల్యు.ఎస్. నోడల్ అధికారి ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## పిట్టలవాని పాలెం మండలంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శియువగళం తో రాష్ట్రమంతా పాదయాత్ర చేసి భవిష్యత్ తరాలకి బంగారు బాటలు వేయడానికి తనకు తాను మలుచుకున్న నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పిట్టల వానిపాలెం మండల కేంద్రము లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద చందోలు ప్రధాని కూడలి లో తెలుగు దేశం పార్టీపిట్టలవానిపాలెం మండల కన్వీనర్ అఫ్జల్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కేకులు పంచిపెట్టి నారా లోకేష్ కుహార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐలవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: పల్లెటూరు స్థాయిలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించి స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా మెరుగైన వైద్యాన్ని పేద ప్రజలకు చేరువ చేయటం జరిగిందని గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు అన్నారు.ఐలవరం 2 గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం స్థానిక పద్మశాలియ కళ్యాణ మండపంలో నిర్వహించిన సురక్ష క్యాంపులో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలకు సురక్ష బ్యాగులు మందులు అందించారు. స్పెషలిస్ట్ డాక్టర్ కె ప్రదీప్ చంద్ర, డాక్టర్ ఎస్ కె జబీర్ భాష, డాక్టర్ శామ్యూల్ పాల్, ప్రదీప్,అప్తమాలజిస్ట్ వేము స్వప్న, ప్రజలను పరీక్షించి ఉచితంగా మందులు అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి చంద్రశేఖర రావు,మండల తాసిల్దారు డి వెంకటేశ్వరరావు, పీహెచ్ సి డాక్టర్ ఏ శ్రీనివాసరావు, స్పెషలిస్ట్ డాక్టర్లు,ఆశా వర్కర్లు సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

## నేడు దూడల అందాల పోటీలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దూడల అందాల పోటీలు బుధవారం జరుగుతాయని మండల పశువైద్యాధికారిణి రేచల్ దివ్య తెలిపారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న పశుపోషకులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ,దూడలకు సంబం ధించి లివర్ టానిక్లు,పురుగు మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు.

## వైయస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పెదపులివర్రు గ్రామంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలలో వైయస్సార్ ఆసరా పథకం ఒకటి ఈరోజు డ్వాక్రా మహిళలలో ఆనందం కురిపించిన రోజు చిరునవ్వులతో జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ లలితా కుమారి ఆధ్వర్యంలో ఈ పాలాభిషేకం జరిగింది ఎంపీపీ మాట్లాడుతూ ఏ ప్రభుత్వము ఈ పథకాలు పెట్టలేదు. తెలుగుదేశం ప్రభుత్వం పసుపు కుంకుమ పథకం ద్వారా ఇస్తానని మోసం చేశారు జగనన్న నాలుగవసారి డైరెక్ట్ గా తమ ఖాతాలలో వైయస్సార్ ఆసరా నగదు జమ చేసిన సందర్భంగా గ్రూపు వారందరూ గ్రూప్ తరపున వైయస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పర్యమైన చర్యలు తప్పవు: జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: రాబోవు సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. జనవరి 23న మంగళవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలు నందు జిల్లాలోని పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించిన అంశాలపై జిల్లా ఎస్పీ శిక్షణా తరగతులు నిర్వహించారు.శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల విధివిధానాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పలు అంశాలను ఎస్పీ స్వయంగా వివరించారు. ఎన్నికల ప్రక్రియ, విధి విధానాలు, ఎన్నికల నియమ నిబంధనలు, ప్రవర్తనా నియమావళి, ఎలక్షన్ సంబంధిత చట్టాలు మరియు నేరాలు, అక్రమ ఆయుధాలు, మద్యం, నగదు, ఇతర వస్తువులు సీజు చేయు ప్రక్రియ, సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాల సమాచారం సేకరించి అక్కడ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, తదితర అంశాలపై పోలీస్ అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎన్నికల విధుల నిర్వహణలో పోలీసులకు ఉన్న సందేహాలను ఎస్పీ నివృత్తి చేసారు. రాబోవు ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికా బద్ధంగా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ పోలీస్ అధికారులకు సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలకు సందర్శించి, గ్రామాలలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలన్నారు. మద్యం, ధనం అక్రమ రవాణాను కట్టడి చెయ్యాలని, విస్తృతంగా వాహన తనిఖీలను నిర్వహించాలన్నారు. ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినప్పటినుండి ఎన్నికల ప్రక్రియ పూర్తిస్థాయిలో ముగిసే వరకు పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు తమకు కేటాయించిన విధులను అంకితభావంతో సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, బాపట్ల డిఎస్పి టి. వెంకటేశులు, ఏ.ఆర్ డిఎస్పీ ఎమ్.డి.హెచ్.ప్రేమ్ కుమార్, ట్రైనీ డిఎస్పీ విద్యాశ్రీ, డి.ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ , ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, స్పందన సెల్ ఇన్స్పెక్టర్ మాలకొండయ్య, జిల్లాలోని ఇతర సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలందరికీ వైద్యపరీక్షలు నిర్వహించి ప్రజారోగ్యం లక్ష్యంగా జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు, నాయకులు అన్నారు. మంగళవారం సిఎస్ పురం సచివాలయాల పరిధిలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారులు పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రజలకు అందుబా టులో ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద వైద్యశిబిరాలు నిర్వహించి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీచేసి ఆరోగ్యవంతులుగా ఉండాలని లక్ష్యంగా ప్రభుత్వం పలుకార్యక్రమాలు చేపట్టినట్లు ప్రజలు కార్యక్రమాలను సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ రామచంద్రరావు, మండల జెసిఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, పంచాయితీ కార్యదర్శి రాంప్రసాద్, ప్రభుత్వ వైద్యాధికారులు,సచివాలయం కన్వీనర్ సంగిశెట్టి వాసు, నాయకులు బత్తుల మాల్యాద్రి, బి.దేవరాజు, తోట రమేష్, రాజేష్, వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో గాదె పూజలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం లో మంగళవారం మాజీ మంత్రి తనయుడు ,వైసీపీ నాయకులు గాదె మధుసూదన్ రెడ్డి ప్రత్యేక పూజలునిర్వహించారు.సోమవారం వైసీపీ లో ఉన్నతస్థాయి నాయకులను కలిసిన ఈ ప్రత్యేక పూజలు ప్రత్యేకత పూజలు చేశారు.మధుసూదన రెడ్డి రాకతో వైసీపీ క్యాడర్ అనూహ్యంగా వొచ్చి ఆయనను కలవటం నియోజకవర్గ స్థాయిలో చర్చకు దారి తీసింది. అంతే కాకుండా వైసీపీ సోషల్ మీడియా కోర్డినేటర్ కో కన్వీనర్ పోతురాజు రెడ్డి ఆయనను కలవటం క్యాడర్ లో చర్చకు దారి తీసింది. అసలు నియోజకవర్గ స్థాయిలో ఏమి జరుగుతుంది అనేది ప్రతి ఒక్కరికి అర్థం కాని అంశం గా మారింది. ఈ సందర్భంగా మధుసూదన రెడ్డి ని ప్రజల మాటల పై వివరణ కోరగా పార్టీ ఎటువంటి బాధ్యత లు అప్పగించిన మన స్ఫూర్తిగా చేస్తానని అన్నారు. తనకు రాజకీయం లో జగన్మోహన్ రెడ్డి ఆదర్శం అని ఆయన బాటలో నే నడుస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేగల రవి రెడ్డి, వీరా రెడ్డి ,గోవతోటి విజయ్, మాజీ సర్పంచ్ మెరుగు ధర్మారావు, మెరుగు నర్సయ్య, బెజ్జం భూషణరావు, మద్దాల బాబురావు,నత్తల మురహరి,కూచిపూడి చంద్రమోహన్,గ్రామస్తుల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్న ఒకే ఒక ముఖ్యమంత్రి వైఎస్ జగన్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: 2019 సార్వత్రిక ఎన్నికల్లో చేసిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ఎంపిటిసి తాండ్ర సాంబశివరావు కొనియాడారు. కర్లపాలెం మండలం నల్లమోతు వారిపాలెం గ్రామంలో జరిగిన గ్రామ స్థాయి డ్వాక్రా మహిళల సదస్సులో ఎంపీటీసీ తాండ్ర పాల్గొని గ్రామంలో డ్వాక్రా మహిళలకు నాల్గోవ విడత విడుదల చేసిన ఆసరా నిధుల గురించి మహిళలకు వివరించారు. తన సెగ్మెంట్లోని మహిళలకు ఇంత పెద్ద ఎత్తున ఆసరా నిధులు విడుదల చేసిన జగన్ మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియ జేశారు. ఒక్క నల్లమోతు వారి పాలెం గ్రామానికే ఆసరా కింద నాలుగు విడతలుగా షుమారు ఒక కోటి ముప్పై ఆరు లక్షల రూపాయలు అందించటం సంతోష దాయకం అన్నారు. కులాలు, మతాలు అదేవిధంగా రాజకీయ పార్టీలు చూడకుండా మహిళా సాధికారతే ధ్యేయంగా మహిళల అభ్యున్నతి కోసం పాటుబడుతూ ప్రజా రంజకమైన పరిపాలన అందిస్తున్న జగన్ మోహన్ రెడ్డి లాంటి నాయకులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి అని తెలియ జేశారు. చివరిగా లబ్ది పొందిన మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

## బాపట్ల పార్లమెంటు నియోజకవర్గంలో బలమైన నాయకత్వం అవసరం

- చంద్రబాబు నాయుడు ఆదేశిస్తే బాపట్ల నుండి పోటీ..
- విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంటు నియోజకవర్గంలో బలమైన నాయకత్వం అవసరమని రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి దగ్గుమళ్ళ ప్రసాదరావు అభిప్రాయపడ్డారు. తెలుగుదేశం తరపున ఎంపీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న ఆయన బాపట్ల లో విలేకరుల సమావేశాన్ని ఏర్పా టు చేశారు. ఇదే సందర్భంలో నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలను నిర్వహించారు నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశిస్తే బాపట్ల నుండి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తానని విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడించారు. బాపట్లలోని క్రిష్టియన్ భవన్లో నిర్వహించిన నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం లో నిరుపేదలకు ఒక బలమైన నాయకత్వం అవసరమని అన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ అధినేత ఆదేశిస్తే బాపట్ల పార్లమెంటు నుండి పోటీ చేసి ఈ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు..

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్ కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ పుట్టినరోజు కేక్ ను పార్టీ నాయకులు ,కార్యకర్తల నడుమ మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి కేక్ కట్ చేసి లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్కల వెంకటస్వామి ,షేక్ గపూర్ ,షేక్ బాజి, పిట్ల వసంత లేరెడ్డి, పఠాన్ అహ్మద్ బాష, కెదాస్ ,బెజ్జం వెంకటేశ్వర్లు ,కట్టా సుజాత,బొడ్డుకూరి విజయ, సముద్రాలరెడ్డి పాల్గొన్నారు.

## చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులుగాకొడాలి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సం ఘం రాష్ట్ర సమితి సభ్యులుగా భట్టిప్రో లు గ్రామానికి చెంది న కొడాలి రామ కోటేశ్వరరావు నియమితులైనట్లు ఆ సంఘం సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజి మంగళవారం విలేకరులకు తెలిపారు. ఇటీవల గుంటూరు జిల్లా మంగళగిరి లో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర 13వ మహాసభలలో రామ కోటేశ్వరరావు ఎన్నికయ్యారని ఆయన చెప్పారు. రామ కోటేశ్వరరావు ఏన్నికపట్ల కె. మోహనరావు, డి.రామారావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ మహాసభలలో తీర్మానం చేసిన చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భరత మాత ముద్దు బిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఘనంగా స్థానికంగా ఉన్న స్ప్రింగ్ బోర్డ్ స్కూల్ నందు మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ జె.వి.నారాయణ, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, జిల్లా మేధో కమిటీ మెంబర్ రెడ్డి మల్లారెడ్డి, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పురపు నాగేశ్వర రావు, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు ఎం.రమణ,నియోజకవర్గ ఎస్సీ మోర్చా ఇంఛార్జి బండారు జయ ప్రసాద్, గోవిందయ్య, ఆవుల సురేష్, శ్రీరంగయ్య, మొదలైన బీజేపీ నాయకులు పాల్గొనడం జరిగింది. జిల్లా మేధో కమిటీ మెంబర్ రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ సుభాష్ చంద్ర బోస్ 1897 జనవరి 23 తేదీన జన్మించారని, భారత స్వాతంత్ర పోరాటం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సంస్థను స్థాపించి పోరాటం చేసిన యోధుడు



అని,జపాన్ సహకారం తో బ్రిటిష్ సైన్యంతో యుద్ధం మొదలు పెట్టిన 1943 సం.లో అండమాన్ నికోబార్ దీవులు స్వాధీనం చేసుకొని అక్కడ నుండి 1943 భారత్‌లో ఇండియన్ ఆర్మీని స్థాపితం చేసి ఛలో ఢిల్లీ పిలుపు ఇచ్చి స్వతంత్ర పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన యోధుడు, 1945 ఆగస్టు 18 విమాన ప్రమాదంలో మరణించారు అని ఆయన ఆశయాలు ప్రతి యువత సమాజ సేవకు ముందుకు రావాలని కోరారు.

# ఘనంగా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: నారా లోకేష్ బాబు 41వ పుట్టినరోజు సందర్భంగా తాళ్ళూరు ఎన్టీఆర్ విగ్రహం దగ్గర రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణు బాబు ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అనంతరం పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, జనసేన మండల పార్టీ



అధ్యక్షుడు కుటాల ప్రసాద్, పార్ల మెంట్ కార్యవర్గ సభ్యులు మానం రమేష్ బాబు, శాగం కొండారెడ్డి, వల్లపునేని సుబ్బయ్య, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు షేక్ బడే, దర్శి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ మీరా మొహిద్దీన్, బీసీ సెల్ అధ్యక్షులు పి.రమేష్ బాబు, సీనియర్ నాయకులు, మేడగం వెంకటేశ్వర్ రెడ్డీ, కైపు రామ కోటిరెడ్డీ, ఐ.శ్రీనివాస్ రెడ్డీ, యువ నాయకులు సానే సురేశ్, జాస్తి గిరిబాబు, షేక్ సైదా, యాతం శ్రీను, కైపు నాగార్జున, ఆది నారాయణ రెడ్డీ, నాగేశ్వర రావు, ఎఫ్రాం, తిరుపతి స్వామి, తెలుగు దేశం పార్టీ నాయకులు, లోకేశ్ బాబు అభిమానులు పాల్గొన్నారు.

# బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు 'సుభాష్ చంద్రబోస్'

కనిగిరి, మేజర్‌న్యూస్: బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కనిగిరి జెడ్పిటిసి సభ్యులు మడతల కస్తూరి రెడ్డి తెలిపారు. ఆయన క్యాంపు కార్యాలయంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి



పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. దేశం కోసం సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలను, పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, గుడిపాడు సర్పంచ్ డి.నాగేంద్ర రెడ్డి, వైసిపి నాయకులు మూలే మాలకొండ రెడ్డి, ఎంపిటిసి ఏడుకొండలు, ఎస్.మోహన్ రెడ్డి, వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు.

# చీమకుర్తిలో ఇంటింటా కులగణన సర్వే..

## – 9760 సర్వేకు 5639 సర్వేపూర్తి (57 శాతం)

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలో ఇంటింటా కులగణన సర్వే ప్రక్రియ కొనసాగతుంది. పట్టణంలోని 8 సచివాలయ పరిదిలో 152 క్లష్టర్ల ద్వారా కులగణన సర్వే 9760 గృహాలు చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 5639 కులగణన సర్వే తో షుమారు 57.7 శాతం కులగణన సర్వే పూర్తి అయ్యిందని,



ఈ సర్వే 29వ తేది వరకు కొనసాగుతుందని, కులగణన సర్వేకు వచ్చే సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు ప్రజలు సహకరించాలని కమిషనర్ షేక్ ఫజులుల్లా కోరారు. కులగణన సర్వేలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు వారి పరిధిలోని ఇంటింటికి వెళ్లి కుటుంబాల సామాజిక ఆర్థిక స్థితులపై వివరాలు, కులము తదితర వివరాలు సేకరిస్తున్నారు. పూర్తి ఆన్లైన్ విధానంతో మొబైల్ యాప్ ద్వారా ఈకులగణన సర్వే కార్యక్రమం కొనసాగుతుంది. ప్రధానంగా కులం వివరాలను మొబైల్ యాప్ ద్వారా అప్లోడ్ చేస్తున్నారు. ఈ నెల 19 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కులగణన ప్రక్రియ ప్రారంబించటం జరిగిందని, 29వ తేదితో కులగణన సర్వే ప్రక్రియ పూర్తి అవుతుందని కమిషనర్ తెలిపారు.

# ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

కనిగిరి, మేజర్‌న్యూస్: అనారోగ్య బారినపడి వైద్యం చేయించుకునే స్థోమత లేని నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు వైయస్సార్ ఆరోగ్యశ్రీ కొండంత అండగా నిలుస్తుందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 7వ సచివాలయంలో నూతన ఆరోగ్యశ్రీ కార్డులను మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఆరోగ్యశ్రీ క్రింద వైద్య సేవలు ఖర్చులు 5 లక్షలు నుండి ఏకంగా 25 లక్షలు పెంచిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. ఆపత్కాలంలో చేతిలో చిల్లిగవ్వ కూడా ఖర్చు పెట్టే పని లేకుండా ఆరోగ్యశ్రీ ఉపయోగపడుతుందన్నారు. అనారోగ్యం లేదా ఏదైనా ప్రమాదం బారిన పడిన కార్పొరేట్ ఆసుపత్రులలో సైతం పేదలకు ఉచిత వైద్య సేవలు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దాసరి మురళి, సచివాలయం హెల్త్ సెక్రటరీ లక్ష్మి, ఆశా కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

## - లోకేష్ పుట్టినరోజు రక్తదానం చేసిన యారవ శ్రీనివాసులు

పామూరు, మేజర్‌న్యూస్: రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయమని ప్రతి ఒక్కరూ జీవితంలో ఒక్కసారైనా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని





టిడిపి మండల యువ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి నేతృతంలో కనిగిరి టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఒకరి నుండి సేకరించిన రక్తం ముగ్గురికి వివిధ రూపాలలో ఉపయోగపడుతుందన్నారు. నారా లోకేష్ జన్మదినం పురస్కరించుకొని రక్తదానం చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు.

# బార్ అసోసియేషన్ భవన నిర్మాణ పరిశీలన

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి బార్ అసోసియేషన్ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో మంగళవారం బార్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కరణం బలరాం కృష్ణమూర్తి నిర్మాణ పనులలో ఆగి ఉన్న బార్ అసోసియేషన్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా కరణం బలరాం సంబంధిత అధికారులతో మాట్లాడి అర్ధాంతరంగా బార్



అసోసియేషన్ భవన నిర్మాణం నిలిచిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారికి అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, మున్సిపల్ డీఈ పి యేసయ్య, ఏఈ కట్టా రవి తదితర బార్ అసోసియేషన్ ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈవీఎం విధానంతో ఎటువంటి అపోహలు చెందవద్దు

అద్దంకి, మేజర్‌న్యూస్: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ విధానంతో ఎలాంటి అపోహలు చెందాల్సిన అవసరం లేదని ట్రైనర్ శ్రీనివాసరావు అన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం స్థానిక రెవిన్యూ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈవీఎం, వివి ప్యాడ్ పనితీరును ప్రజలకు వివరించారు. ఎన్నికల అధికారి అనుమతితోనే ఓటు వేయాల్సి ఉంటుందని, ఓటు



వేసేందుకు 20 సెకండ్ల పాటు గడువు ఉంటుందని ఆ సమయంలో ఎవరికి ఓటు వేశారు అనేది చూసుకునేందుకు కూడా అవకాశం ఉంటుందని తెలిపారు. ఎవరికి ఓటు వేసామో తెలుసుకునేందుకు కూడా వీలు కలుగుతుందన్నారు. పోలింగ్ బూత్ లోకి వెళ్లే సమయంలో సెల్ ఫోన్లు అనుమతించరాదని అదే విధంగా వేసిన ఓటును ఇతరులకు చూపించడం కూడా చట్ట విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిటి విజయభాస్కర్ రెడ్డి, సిబ్బంది, పట్టణ ప్రముఖులు ఉన్నారు.

# వైసీపీ జెండాను ఎగరేసి బహుమతినిస్తా

## –నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: చీరాల నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో విజయం సాధించి వైసీపీ జెండాను ఎగరేసి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డికి బహుమతి ఇస్తానని నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్‌భాబు అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం బెడ్‌రెస్టు తీసుకుని మొదటి సారిగా చీరాల విచ్చేసిన కరణం వెంకటేష్‌భాబు మంగళవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ ముఖ్యంగా సోమవారం నియోజకవర్గంలో జరిగిన సామాజిక



సాధికారిక బస్సు యాత్రను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ పేరు, పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. ఆహ్వానించగానేఉన్న పనులన్నీ మానుకుని చీరాల విచ్చేసిన సాంఘీక సంక్షేమ శాఖామాత్యులుమేరుగ నాగార్జునకు, రాజ్యసభ సభ్యులు బాపట్ల జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకటరమణకు, ఎంపీ నందిగం సురేష్‌కు మరియు ఎమ్మెల్సీ పోతుల సునీతకు, రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్‌కు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణికి ఇతర నాయకులకు, కార్యకర్తలకు, డీఎస్పీ ప్రసాదరావు, సీఐలు శేషగిరిరావు, సోమశేఖర్, సత్యనారాయణ, కృష్ణయ్యకి, ఎస్సైలకు, పోలీసులకు, హోంగార్డులకు, మున్సిపల్, శానిటేషన్ సిబ్బందికి, అన్ని శాఖల అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని కరణం వెంకటేష్‌భాబు అన్నారు. ముఖ్యంగా పాత్రికేయలకు, సోషల్ మీడియా ప్రతినిధులకు పేరు, పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అన్నారు. మీ అందరీ ప్రేమాభిమానాలు నాపై ఈ విధంగానే ఉంటూ, రానున్న ఎన్నికల్లో భారీ విజయంతో అధికారం చేపట్టేందుకు మీ సహాయ, సహకారాలు ఉండాలని కరణం వెంకటేష్‌బాబు కోరారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి

చీరాల, మేజర్ న్యూస్: నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతిని వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ ఆవరణంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు



రామకృష్ణ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్యం ఉద్యమంలో చేసిన త్యాగాలను గుర్తు చేశారు. అనంతరం దేశాయిపేట, నీలకంఠాపురం గ్రామాలలోని ఆశ్రమాలలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చారుగుళ్ళ గురు ప్రసాద్, చీమకుర్తి మధుసూధనరావు, దోగుపర్తి వెంకట సురేష్, చింతా రమేష్, కెవి సుబ్బారావు, షేక్ ధరియా సాహేబ్, జి నారాయణ మూర్తి, శ్రీకృష్ణ ప్రసాద్, గుర్రం బధిరీనాథ్, బ్రహ్మానందం, బాలగంగాధరరావు, రామారావు తదితర వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన మైనార్టీ కుటుంబాలు



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని బెస్త కళ్యాణ మండపంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో కంభం పట్టణానికి చెందిన వై.ఎస్.జగన్ అభిమాన సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు, వైసీపీ నాయకులు సయ్యద్ అన్వర్ బాషా ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన షేక్ షేక్షావలి, మీనిగా కాశయ్య, నాయబ్ రసూల్, షేక్ బాబు, వెలుగు బాలకృష్ణ, షేక్ మస్తాన్‌వలి, షేక్ రసూల్, సయ్యద్ సుభాని, రామ పంతుల్, ఇండ్ల శ్రీను, మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా టిఎన్ఎస్వి మాజీ జిల్లా కార్యదర్శి పోకా నాయుడు రోగులకు పండ్లు, బెడ్స్ పంపిణీ చేశారు. నారా లోకేష్ 41వ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని అశ్విని వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న నిర్భాగ్యులకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సుబ్బక్క పల్లి గ్రామంలోని వెలసి ఉన్న శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. రానున్న రోజుల్లో మరెన్నో జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఉమా మనోవికాస కేంద్రంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను డిజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఉమా మనో వికాస కేంద్రంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచి అక్కడ ఉన్న పిల్లలందరికీ మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిజేఆర్ ట్రస్ట్ చైర్మన్ కుమారి దామచర్ల అనిషా లక్ష్మీ, గోరంట్ల అనురాధ, నిడమానూరి పావని, పువ్వాడ ఉషారాణి, ఎస్‌కె ఆరీఫా, బెజవాడ మురళీకృష్ణ, కుర్ర అయ్యప్ప పాల్గొన్నారు.

## బాలినేనికి గజమాలతో సత్కరించిన కావట్టి రవి



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారీర్యాలీతో ఒంగోలుకు విచ్చేసిన మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డిని వైసీపి నేత కావట్టి రవి గజ మాలతో సత్కరించారు. నగరంలోని బాపూజీ కాంప్లెక్స్ సమీపంలోని కోట వీధి వద్దకు రాగానే బాలినేని కాన్వాయ్ వద్దకు వెళ్లి గజమాలతో సత్కరించారు. అనంతరం శంఖారావాన్ని బాలినేనికి బహు కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇంతియాజ్, పార్టీ నేతలు ఉన్నారు.





# నేను ఒంగోలు నుండే పోటీ చేస్తా

**ఇవే నాకు చివరి ఎన్నికలు, ఇక నేను పోటీ చేయను**

**తర్వాత మా అబ్బాయి బరిలో ఉంటాడు**

**ఇళ్ళ పట్టాలు ఇచ్చాకే పోటీ చేస్తానని చెప్పిన మాటను నిలబెట్టుకుంటా**

**ఒంగోలులో బాలినేనికి ఘన స్వాగతం, ర్యాలీలో ఎక్కడా కనిపించని మాగుంట వర్గీయులు**

**చివరిలో కార్యకర్తలు లేక వెలవెలబోయిన ర్యాలీ**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేను ఒంగోలు నుండే పోటీ చేస్తా, ఇవే నాకు చివరి ఎన్నికలు, తర్వాత మా అబ్బాయి బరిలో ఉండాడని ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఒంగోలులో 25 వేల ఇళ్ల పట్టాల నిధులు విడుదల అనంతరం తొలి సారి ఒంగోలుకు వచ్చిన బాలినేనికి పార్టీ శ్రేణులు సాదర స్వాగతం పలికి, భారీ ర్యాలీ చేపట్టారు. త్రోవగుంట బైపాస్ వద్ద నుండి బాలినేనికి భారీ బైక్ ర్యాలీతో నగరంలోని స్వాగతం పలికారు.

జేవియర్స్ స్కూల్ కర్నూల్ రోడ్డు ఫ్లై ఓవర్ నుండి పవర్ ఆఫీస్ మీదగా ఆర్టీసీ బస్టాండ్ కూడలి నుండి అద్దంకి బస్టాండ్ మీదగా పాత మార్కెట్ సెంటర్ నుండి మస్తాన్ దర్గా మీదగా ట్రంక్ రోడ్డు నుండి చర్చి సెంటర్ వరకు భారీగా బైక్ ర్యాలీ చేపట్టిన అనంతరం సభ నిర్వహించారు. బాలినేని మాట్లాడుతూ నేను ఒంగోలు నుండే పోటీ చేస్తా, ఇవే నా చివరి ఎన్నికలు అని బాలినేని స్పష్టం చేశారు. తర్వాత నా కుమారుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. నేను, మాగుంట పోటీ చేస్తానని అనేక సందర్భాల్లో చెప్పాను, ప్రస్తుతం అందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఒంగోలులో 25 వేల ఇళ్ళ పట్టాలు ఇచ్చాకే పోటీ చేస్తానని చెప్పాను, అందుకే ఆ నిధులు విడుదల కోసం ఇన్ని రోజులు బయట ఉండాల్సి వచ్చిందన్నారు. నిధులు విడుదల చేశారని, త్వరలోనే అర్హులందరికి ఇళ్ల పట్టాలు ఇస్తానని పేర్కొన్నారు.

ముందుగా మంత్రి ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, శివ ప్రసాద్‌రెడ్డిలతో పాటు ముఖ్యనేతలు బాలినేనికి స్వాగతం పలికారు. వైసీపి ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అత్యధక సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ మొదటిలో అత్యధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు ఉన్నా, ర్యాలీ బయలుదేరిన తర్వాత తగ్గుతూ వచ్చారు. కలెక్టరేట్ సెంటర్ వద్ద సభా ప్రాంగణంలో పార్టీ కార్యకర్తలు స్వల్పంగా కనబడ్డారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు





టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులో మంగళవారం మండల టిడిపి ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 40వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమంలో కొండపి శాసన సభ్యులు డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ముఖ్య అతిథులుగా పాల్గొని గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లికి లోకేష్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ స్వామి, దామచర్ల సత్య చేతులు మీదుగా బర్తడే కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ స్వామి మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేసి ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ తిరుగులేని నాయకుడిగా నిరూపించుకున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, పట్టణ టిడిపి అధ్యక్షులు కామని నాగ శ్రీను, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు ధర్నాసి బ్రహ్మానందం, కొండెపి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కసుకుర్తి భాస్కర్, గ్రామ సర్పంచ్ మద్దిరాల మమత, తెలుగు యువత అధ్యక్షులు అబ్బూరి అభిషేక్, మహిళ నాయకురాలు పద్మావతి, పలువురు నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం టంగుటూరులోనే ఎన్టీఆర్ విగ్రహాలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

## బీసిలను అన్నీ విధాలుగా ఆదుకొనే బాధ్యత తెలుగుదేశంపార్టీది:ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని బీసీ సోదరులను అన్నీ విధాలుగా ఆదుకునే బాధ్యత తెలుగుదేశం పార్టీదే అని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి బీసీ సోదరులకు భరోసానిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కంభం పట్టణంలోని బెస్త కళ్యాణ మండపంలో నిర్వహించిన 'జయహో బీసీ' కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన అశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎల్లవేళల వెన్నుదన్నుగా నిలిచింది. బీసి సోదరులే అని అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బీసీ సోదరులకు పెద్ద పీట వేసి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టటం జరిగిందని రాబోయే రోజుల్లో బీసీ సోదరులకు మరింత సంక్షేమం అందించటం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. బీసీ సోదరుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి బీసీ సోదరులపై దాడులు చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నారని, వైసీపీ నాయకుల దాడులకు అనేక మంది బీసీలు అశువులు బాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ సోదరులకు రక్షణ చట్టం అమల్లోకి తెస్తామని, బీసీ సోదరులపై దాడులు చేయాలంటే వణుకు పుట్టేలా తెలుగుదేశం పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీ సోదరులు, అన్నీ వర్గాల ప్రజలు టీడీపీ జనసేనలకు మద్దతుగా నిలిచి వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి మల్లిఖార్జున, పట్టణ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి మాధవ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు యాదవ్, పార్లమెంట్ కార్యానిర్వాహక కార్యదర్శి కేతం శ్రీను, మండల బీసీ సెల్ అధ్యక్షులు బొందలపాటి వెంకట రమణ, పార్లమెంట్ బీసీ సాధికార అధ్యక్షులు మండల బెస్త సంఘం అధ్యక్షులు బొందలపాటి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మద్దూకూరి కోటయ్య, రామకృష్ణ యాదవ్, ఇల్లా సోమయ్య, చిక్కుడు రోశయ్య, షేక్ గౌస్, పాండు, రవి, రాజు, భూపాలుడు, మోహన రంగా, ఎల్వి సుబ్బయ్య, ఐతా కృష్ణ, గోనా చెన్నకేశవులు, తోట శ్రీను, సిరివెళ్ళ రవికుమార్, దూదేకుల చమన్, జిలాని, రాజు, పాల్వాయి మురళీ, కరుణాకర్, నాగచంద్రుడు, నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల బ్యానర్ ఆవిష్కరణ



కందుకూరు, మేజర్‌న్యూస్: 35 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మాను గుంట మహీధర్ రెడ్డి జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల బ్యానర్ ను ఆయన కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. నేటి 2024 సంవత్సర జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల స్లోగన్ ను "రహదారి భద్రత - మనందరి బాధ్యత " గా కేంద్ర ప్రభుత్వం నామ కరణం చేయడం జరిగినదని, ఈయొక్క రహదారి భద్రతా మాసోత్సవాలు జనవరి 20 వ తేదీ నుండి ఫిబ్రవరి 19 వ తేదీ వరకు జరుగుతాయని కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి షేక్ మహమ్మద్ రఫీ తెలియచేసారు. ఈ కార్యక్రమములో భాగంగా రవాణాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతులకు ఎమ్మెల్యే గొట్టిపాటి నివాళులు

అద్దంకి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అద్దంకి పట్టణ క్లస్టర్-7 ఇంచార్జ్ కాకాని అశోక్ తండ్రి హనుమంతరావు







గుండెపోటుతో బుధవారం హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బుధవారం వారి స్వగృహానికి వెళ్లి హనుమంతరావు పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పంగులూరు మండలం కొండమంజులూరు గ్రామానికి చెందిన చొప్పవరపు మోజెస్ రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందగా పోస్ట్ మార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మోజెస్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పట్టణంలోని పదో వార్డు శ్రీనగర్ కాలనీకి చెందిన దివంగత న్యాయవాది కనకసేనరావు భార్య ఫణీంద్ర దేవి ఇటీవల మృతి చెందగా బుధవారం సాయంత్రం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బాబా ఆలయంలో మాగుంట రాఘవరెడ్డి పూజలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శిరిడి సాయిబాబా దేవస్థానంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజ అనంతరం వేద



పండితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదములు భక్తులందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, వైయస్సార్సీపి రాష్ట్ర నాయకురాలు తమ్మినేని సుజాత,కనమర్ల పూడి లక్ష్మి, కాస్మో పోలిటన్ క్లబ్ కార్యదర్శి శిరుప గోవర్ధన్ రెడ్డి, స్వర్గధామం కమిటీ కన్వీనర్ సోమిశెట్టి శ్రీనివాసులు, ఈర్ల గురవయ్య, అరుణోధర్, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, మాంటిసోరి పిచ్చిరెడ్డి, తంగుటూరి గోవిందరావు, తడికమల్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నియోజకవర్గానికి నాయకులు వస్తుంటారు... పోతుంటారు... కానీ స్వామి లోకల్

### - దామచర్ల సత్య

కొండపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ పరిధిలో వైసీపీ వైసీపీ పార్టీకి నాయకులు వస్తుంటారు... పోతుంటారు ... కానీ ఎమ్మెల్యే స్వామి లోకల్ అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య అన్నారు. టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని పొన్నలూరు లోని ఎన్టీఆర్ కూడలిలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఎమ్మెల్యే స్వామితో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ కూడలిలో ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం జేనసేన కూటమిని గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వైసీపీ పార్టీలో అభ్యర్థులుగా నేతలు మారుతున్నారు తప్ప నియోజకవర్గ ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అరాచక పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సంక్షేమం ముసుగులో దోపిడికి తెరలేపిన ముఖ్యమంత్రిగా సీఎం జగన్మోహన్ రెడ్డి ఖ్యాతి సాధించారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ వైసీపీ ఇంచార్జిగా భాధ్యతలు చేపట్టిన మంత్రి నియోజకవర్గంలో ఎమ్మెల్యే స్వామి ఏం చేశారని అడుగుతున్నారని.... దానికి బదులుగా మంత్రిగా నువ్వు తిరిగే రోడ్లు అన్ని



దమ్ముందా అని అడిగారు. పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని ఎమ్మెల్యే తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ - జేనసేన కూటమి ప్రభంజనం సృష్టించడం ఖాయం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావడం తథ్యం అని అన్నారు.







తెలుగుదేశం పార్టీ హయాంలో వేసినవేనని గుర్తుచేశారు. గతంలో ఎస్సి ఎస్టీల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడితే జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చాక తొలగిస్తుంటే మంత్రిగా ఉండి ఏం చేశావ్ అని నిలదీశారు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ తరపున చాలంజ్ చేస్తున్నాం గతంలో తెలుగుదేశం పార్టీ అనుమతులు ఇచ్చి అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేసే సత్తా అయినా మంత్రిగా నిర్వర్తించే అనంతరం ప్రజలకు కార్యకర్తలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మాజీ అధ్యక్షులు మండవ ప్రసాద్‌తోపాటు పలు గ్రామాల మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దామచర్ల కుటుంబ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

### - 35 కుటుంబాలు వైసీపీ వీడి టీడీపీలో చేరిక - మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి





కనిగిరి, మేజర్‌న్యూస్: టీడీపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో పీసీపల్లి మండలం తలకొండపాడు గ్రామం నుంచి 20 కుటుంబాలు, కనిగిరి మండలం లింగారెడ్డిపల్లి కొత్తపల్లికి చెందిన 15 కుటుంబాలు వైసీపీ వీడి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఇంచార్జి ఉగ్ర నరసింహారెడ్డి టీడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఆర్టీసీ, కరెంట్ ఛార్జీలు ,నిత్యావసరాల ధరలు పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజలపై భారం మోపిందన్నారు. చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచారని విమర్శించారు. మద్య నిషేధం చేశాకే ఓటు అడుగుతానని జగన్ చెప్పి మోసం చేశాడని తెలిపారు. కనిగిరి నియోజవర్గ అభివృద్ధికి బాటలు వేసేందుకు గాను ఇచ్చిన 5 గ్యారెంటీలకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రా...కదలిరా సభ సాక్షిగా హామీ ఇవ్వడం గొప్పవిషయం అన్నారు. పేదలను సంపన్నులను చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందన్నారు. లింగారెడ్డి కొత్తపల్లి నుండి కమతం వెంకటేశ్వర్లు, కొండయ్య, నాగేంద్ర ఆధ్వర్యంలో బారెడ్డి వెంకటేశ్వర్లు, సందిరెడ్డి మాలకొండయ్య, కె.లక్ష్మిరెడ్డి, శ్రీనివాసులు, మాలకొండయ్య, వెంకటసుబ్బయ్య, ఎరుకలయ్య, రామ్మోహన్ రావు చేరారు.

## టీడీపీని వీడి వైసీపీలో చేరిన 50 కుటుంబాలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెంలో నియోజకవర్గం దోర్నాల మేజర్ పంచాయితీలోని కడపరాజుపల్లి,పనుకుమడుగు గూడెం గ్రామాల్లోని 50 టీడీపీ కుటుంబాలను. వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ వైసీపీ కండువా వేసి వైసీపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీలో చేరే వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న నవరత్నాల పథకాలు తమకెంతో నచ్చినయని అందుకే వైసిపి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల కన్వీనర్ ఘంటా రమణ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి దోర్నాల వైస్ సర్పంచ్ రసూల్, మండల సచివాలయ కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి,కడపరాజుపల్లి సచివాలయ కన్వీనర్ గుండారెడ్డి కాశీరామిరెడ్డి, వార్డు మెంబర్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


స్వాగతం - సుస్వాగతం
శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాలతో....
వాసన్న ఆశీస్సులతో...
కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జిగా
నియమితులైన యువకులు, విద్యావంతులు,
శ్రీ దద్దాల నారాయణ యాదవ్ గారు
నేడు కనిగిరికి విచ్చేయుచున్న శుభ సందర్భముగా
వారికి ఇవే మా స్వాగత సుమాంజలి.....
వైసీపీ అభిమానులు, కార్యకర్తలు, అభిమానులు,
పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవల్సినదిగా
కోరుచున్నాము.
వేదిక :
పవిత్ర కళ్యాణ మండపము - కనిగిరి
కనిగిరి నియోజకవర్గ వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ
నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

## ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల్లో పారిశుద్ధ్య కార్మికులకు అవకాశం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఈ నెల 26వ తేదిన జరిగే జాతీయ గణతంత్ర దినోత్సవం వేడుకలలో పాల్గొనేందుకు సంతనూతలపాడు పారిశుద్ధ్య కార్మికులు తాడిపర్తి మోహన్ రావు దంపతులకు అవకాశం దక్కింది. జిల్లా స్థాయిలో ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులుగా ఎంపిక కాబడిన తాడిపత్రి మోహన్ రావు దంపతులు సంతనూతలపాడు పారిశుధ్య సిబ్బందిని జిల్లా పంచాయతీ అధికారి గుర్తింపు కార్డులు అందజేసి అభినందించారు. వీరు ఢిల్లీలో ఈ నెల 26న జరిగే గణతంత్ర వేడుకలలో పాల్గొనటానికి



రవాణా ఖర్చులు వసతి ఏర్పాట్లు అన్ని జిల్లా పంచాయతీ అధికారి స్వయంగా పర్యవేక్షించారు. జాతీయ స్థాయిలో ఉత్తమ పారిశుధ్య కార్మికులుగా ఎంపికైన తాటిపర్తి మోహనరావు దంపతులను గ్రామ సర్పంచ్ దర్శి నాగమణి పంచాయతీ కార్యదర్శి ప్రతాప్ కుమార్ ఈఓఆర్డి రామకృష్ణ, ఎంపిడిఓ రాఘవేంద్ర, ఎంపిపి విజయ, జడ్పిటిసి దుంపా రమణమ్మ, వైసీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి అభినందించారు.

## అక్రమంగా విక్రయిస్తున్న 20 మద్యం సీసాలు స్వాధీనం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరు గ్రామంలో జరుగుమల్లి గ్రామానికి చెందిన మిడసల సుధాకర్ అనుమతి లేకుండా అక్రమంగా విక్రయిస్తున్న 20 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై




ఖాదర్ బాషా తెలిపారు. సుధాకర్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. అరెస్టు చేసిన సుధాకర్‌ను ఒంగోలు కోర్టుకు హాజరు పరిచయం ఉన్నట్లు ఎస్ఐ ఖాదర్ బాషా తెలిపారు.

## వైసీపీ ఇంచార్జి దద్దాల స్వాగత ర్యాలీని జయప్రదం చేయాలి

**- జడ్పిటీసి కస్తూరిరెడ్డి**

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో బుధవారం జరిగే వైయస్సార్ సీపి కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ స్వాగత ర్యాలీని జయప్రదం చేయాలని జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటలకు నందన మారెళ్ళ నుండి ర్యాలీగా విచ్చేసి కనిగిరి పవిత్ర కన్వెన్షన్ హాల్లో కార్యకర్తల పరిచయ కార్యక్రమం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,



అభిమానులు, వైఎస్ఆర్ కుటుంబ సభ్యులందరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## అద్దంకిలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

అద్దంకి, మేజర్ న్యూస్: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు పట్టణంలోని కొత్తపేట లో బుదవారం ఘనంగా నిర్వహించారు. చంద్రబోస్ విగ్రహాన్ని స్థాపించిన తన్నీరు నాగేశ్వరరావు అధ్వర్యంలో ఈ వేడుకలను



నిర్వహించారు.కార్యక్రమంలో ముందుగా వారణాసి రఘురామశర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జి పానెం హనిమి రెడ్డి సోదరుడు నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాకాని రాధాకృష్ణమూర్తి, బివి కృష్ణారెడ్డి, సాహితీ ప్రముఖులు దేవ పాలన, జ్యోతి చంద్రమౌళి, అన్నమనేని వెంకటరావు, దాస భారతీయ జానపద కళాక్షేత్రం అధ్యక్షులు చెన్నుపల్లి నాగేశ్వరరావు, రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ, చిన్ని శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

**– లోకేష్ భారీ జన్మదిన కేక్‌ను కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే కందుల**

**– రక్తదానం చేసిన టిడిపి నాయకులు,కార్యకర్తలు**

పొదిలి,మేజర్‌న్యూస్:టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు మంగ్లవారం మార్కాపురం మాజీ శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కాటూరివారిపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా నారా లోకేష్ భారీ జన్మదిన కేక్‌ను కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.టిడిపి నాయకులకు,కార్యకర్తలకు నారా లోకేష్ అండగా ఉంటారన్నారు.అనంతరం రక్తదాన శిభిరాన్ని కందుల ప్రారంభించారు.రక్తదాన శిభిరంలో టిడిపి,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు.తొలుత దివంగత ముఖ్యమంత్రి ఎన్టీర్,మాజీ మంత్రి కాటూరి నారాయణస్వామి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు.కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు,రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్,పొదిలి,కొనకనమిట్ల మండల కన్వీనర్లు మీగడ ఓబులరెడ్డి,మోరబోయిన బాబురావుయాదవ్,పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్,మాజీ సర్పంచ్‌లు కాటూరి



చిన్నబాబు,స్వర్ణ గీత,మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్,జిల్లా లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ షబ్బీర్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్‌బాష,మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ షబ్బీర్,మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను,మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు,మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు(ఎంపి),బెల్లంకొండ శ్రీనివాస్,మాజీ ఎంపిఇసి డాక్టర్ సయ్యద్ ఇమాంసాహెబ్,కాటూరి జగదీష్,కాటూరి వరుణ్,మాజీ ఏఎంసి ఛైర్మన్ చప్పిడి రామలింగయ్య,గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్,తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున,మహిళా నాయకులు షేక్ షహనాజ్‌బేగం,షేక్ మెహరున్నీసాబేగం,మైనార్టీ నాయకులు షేక్ మౌలాలీ, అల్లాబకాష్, కల్లూరి సోమయ్య,ముని శ్రీను,మహ్మద్,ఏసు,మత్తయ్య,కాటూరి హనుమంతరావు, ఉప్పు బాబు,కె వెంకట్రావ్,డి వెంకట్రావ్,అంజి,చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పుట్టినరోజు సందర్భంగా పారిశుద్ధ్యకార్మికులకు వస్త్రాలు పంపిణీ

కందుకూరు, మేజర్‌న్యూస్: టిడిపిజాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సంధర్భంగా కందుకూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ నాయకురాలు ఉన్నం నళినీ దేవి పారిశుధ్య కార్మికుల కు వస్త్రాలు పంపిణీ చేశారు. ఆ కార్యక్రమం లో భాగంగా ఉన్నం నళినీ దేవి మాట్లాడుతూ రాష్ట్రం లో నగర పంచాయతీ మున్సిపాలిటీలలో ఎన్నో రోజులుగా సమస్యలు ఎదుర్కొంటున్న పారిశుధ్య కార్మికుల కు రాబోయే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. అదే విధంగా వారి సమస్యల పట్ల వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను దుర్మార్గ చర్య గా అభివర్ణించారు. వారు తమ తమ విధులను సక్రమంగా నిర్వర్తించడం వలనే మన పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయి



అని అన్నారు. చివరిగా పారిశుధ్య కార్మికులకు ఎప్పుడు నళినీ దేవి అండగా ఉంటాను అని అన్నారు. ఈ వస్త్రాలు పంపిణీ సమయం లో నళినీ దేవి వారందరినీ స్వంత మనుషులు లా అక్కున చేర్చుకోవడం తో వారందరూ భావోద్వగానికి లోనయ్యారు. ఉన్నం నళినీ దేవితో కలిసి పారిశుధ్య కార్మికులు అందరూ మనస్ఫూర్తిగా లోకేష్ బాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నం నళినీ దేవి తో పాటు తేదేపా రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, టిడిపి టౌన్ అధ్యక్షుడు దామ మల్లేశ్వరరావు, బడేవారిపలెం మాజీ ఎంపీటీసీ పొడపాటి నరసింహం, తేదేపా సీనియర్ నాయకుడు పొడపాటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## కె.వి.పాలెం విద్యుత్తు బకాయిలు రూ.1.65 లక్ష చెల్లింపు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండలంలోని కె.వి.పాలెం గ్రామ పంచాయతీ వీధి దీపాలకు సంబంధించి కరెంటు మీటర్లు గత 14 నెలల బకాయిలను మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రూ. 1.65 లక్ష



చెక్కును విద్యుత్తు శాఖ ఇంజనీర్‌వి.శ్రీనివాసరావుకు కె.వి.పాలెం సర్పంచ్ శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి యం.శ్యామ్‌కుమార్ చేతుల మీదగా అందజేశారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి సి.ఎఫ్.ఎం.యస్.ద్వారా విద్యుతు శాఖకు బకాయిలు 1 లక్ష 65 వేల 283 రూపాయలు చెల్లించటం జరిగిందని గ్రామ కార్యదర్శి యం.శ్యామ్‌కుమార్ తెలిపారు.

## మోజస్ మృతదేహానికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నివాళి

పంగులూరు, మేజర్‌న్యూస్: కొండమంజులూరు గ్రామానికి చెందిన చొప్పరపు మోజేస్ రోడ్డు ప్రమాదంలో గాయపడి మరణించారు .పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు రాగా విషయం తెలుసుకున్న అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ మోజస్ మృత దేహాన్ని సందర్శించి వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు . వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చిన్న





వయసులోనే రోడ్డు ప్రమాదంలో మోజస్ ఆకస్మికంగా మరణించడం బాధాకరమన్నారు. మోజస్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఎమ్మెల్యే వెంటా తెలుగుదేశం పార్టీ నాయకులు చింతల సహదేవుడు పలువురు నాయకులు ఉన్నారు.

## 1,2వార్డుల్లో ఓట్లను పరిశీలించిన వైసీపీ, టీడీపీ నాయకులు

పొదిలి,మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌లో



నిర్వహించిన ఫైనల్ ఓటర్ లిస్టును మంగ్లవారం వైసిపి,టిడిపి నాయకులు పరిశీలించారు.ఫైనల్ ఓటర్ లిస్టును పరిశీలించిన వారిలో భానుప్రసాద్,బండి అశోక్,కాటూరి శ్రీను,రాజు,బూత్ లెవల్ ఆఫీసర్ కె విజయ పాల్గొన్నారు.

## బాలినేనిని మర్యాదపూర్వకంగా కలిసిన సంజీవరెడ్డి

పొదిలి,మేజర్‌న్యూస్: మాజీ మంత్రి,ఒంగోలు మాజీ శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి,ఆయన తనయుడు బాలినేని ప్రణీత్‌రెడ్డిలను మంగ్లవారం జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సంధర్భంగా బాలినేని,ప్రణిత్‌రెడ్డికు శాలువాలు కప్పి,గజమాలతో ఘనంగా సత్కరించారు.



## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలపై అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడులోని శ్రీ సాయి ఉన్నత పాఠశాలను డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ ఇన్ కేడర్ ఆఫ్ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డి.దేవానంద రెడ్డి మంగళవారం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల గురించి మాట్లాడు తూ ఈ ఏడాది పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థు లు ఒత్తిడి లేకుండా చదువు కోవాలని, చదివిన విషయాన్ని రాయడం, ఉపసంహరణ, మైండ్ మ్యాపింగ్ అనే మూడు పద్ధతుల ద్వారా ఎలా గుర్తించుకోవాలి అనే విషయాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరపు జాలి రెడ్డి, కరస్పాండెంట్ కేశవరపు, శేషమ్మ, ప్రిన్సిపాల్ మౌనిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## త్రిపురాంతకం వైకాపా నాయకులతో తాడిపర్తి చంద్రశేఖర్



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: యర్రగొండ పాలెం అసెంబ్లీ నియోజక వర్గం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్న తాటిపర్తి చంద్రశేఖర్ బుధవారం త్రిపురాంతకంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మండల పార్టీ నాయకుల కార్యకర్తల అభిమానులతో పెద్ద ఎత్తున సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు సింగారెడ్డి పోలిరెడ్డి తెలిపారు. వైకాపా అభ్యర్థిగా తాటిపర్తి చంద్రశేఖర్ ను అధిష్టానం నిర్ణయించినట్లు ఖరారు కావడంతో నియోజకవర్గ కేంద్రమైన ఎర్రగొండపాలెంలో రెండుసార్లు దోర్నాల పెద్దారవీడు త్రిపురాంతకం పుల్లలచెరువు ఎర్రగొండపాలెం మండలాలకు చెందిన నాయకులను కార్యకర్తల అభిమానులను కలిసి పార్టీ విజయం కోసం తనను ఆదరించే అభిమానించి గెలిపించాలని కోరుతూ ఐదు మండలాల మండల పార్టీ నాయకులను కార్యకర్తలను అభ్యర్థించారు. తిరిగి మరల ఈనెల 21వ తేదీన ఎర్రగొండపాలెంలో త్రిపురాంతకం నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాచగొర్ల వెంకట సుశీల పిచ్చి యాదవ్, ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి జెడ్పిటిసి జాన్ పాల్ త్రిపురాంతకం సొసైటీ అధ్యక్షులు డి.గోపాల్ రెడ్డి త్రిపురాంతకం మండల పార్టీ అధ్యక్షులు సింగారెడ్డి పోలిరెడ్డి ఉపాధ్యక్షులు చల్లా ఎల్లారెడ్డి త్రిపురాంతకం మండలంలోని పలు గ్రామాల గ్రామపంచాయతీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో ఎర్రగొండపాలెం పార్టీ కార్యాలయంలో అభ్యర్థి తాడిపర్తి చంద్రశేఖర్ ను కలిసి పూలమాలలతో సెలవులతో ఆయనను సత్కరించి ఆనందోత్సాహాలతో కలిసి ఐకమత్యంతో అంతా కలిసి పని చేసి అభ్యర్థి చంద్రశేఖర్ ను గెలిపిస్తామని ఐదు మండలాల నాయకులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ ను కలిసేందుకు వచ్చిన పార్టీ నాయకులను కార్యకర్తలను అభిమానులను జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్ సుశీల వెంకట పిచ్చయ్య యాదవ్ అభ్యర్థి చంద్రశేఖర్ కు పరిచయం చేసి పార్టీ విజయానికి విధిగా కలిసికట్టుగా కృషి చేస్తామని చంద్రశేఖర్‌కు భరోసా ఇచ్చారు. 2009 నుండి ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఓడిపోతున్నారు అయితే రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్. ను కొండేపి నియోజకవర్గంలో పోటీ చేయవలసిందిగా అధిష్టానం నిర్ణయించడంతో నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు ఉన్నప్పటికీ చంద్రశేఖర్ ను కూడా గెలిపించేందుకు నియోజకవర్గంలో ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు కృషి చేస్తున్నారు ఈ క్రమంలోనే త్రిపురాంతకంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మండలంలోని 24 గ్రామ పంచాయతీలు 18 ఎంపీటీసీ సభ్యులు విధిగా కార్యకర్తలతో, అభిమానులతో ఈ సమావేశానికి వచ్చి విజయం చేకూర్చాలని పోలిరెడ్డి పార్టీ నాయకులను కోరారు.

## ఓటు ప్రాధాన్యతపై అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఈనెల 25వ తేదీ ఓటర్స్ డే సందర్భంగా స్థానిక శ్రీ సాయి హైస్కూల్ నందు విద్యాశాఖాధికారులు ఎం.వి.వి.ప్రసాదరావు, పి.రమణయ్యలు మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులకు చుట్టు ప్రక్కల వారికి ఓటు ప్రాధాన్యతను తెలిపి ప్రజాస్వా మ్యంలో ఒక మంచి నాయకు డును ఎన్నుకునే ప్రాధాన్యత, ఓటు ఎలా నమోదు చేసుకోవాలో వివరిం చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వీరయ్య, కరస్పాండెంట్ శేషమ్మ ప్రిన్సిపాల్ మౌనిక పాల్గొన్నారు.







## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుక సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్ర బాబు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగుమల్లిలో నిర్వహించారు. మంగళవారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు తెలియపరిచారు. రాబోయే 2024లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అంటూ నారా లోకేష్ మరో ఎన్నో ఉన్నతమైన పదవులు పొందాలంటే ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరు రాంబాబు, టిడిపి గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బేస్తవారిపేట :**

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో కేక్ కట్ చేసి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. ఈ వేడుకల్లో పట్టణ టీడీపీ అధ్యక్షులు దూదేకుల సైదులు, ప్రధాన కార్యదర్శి ముప్పూరి రాము, మండల అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంటక నరసింహా యాదవ్, ఎంపీటీసీ సభ్యులు పూనూరు భూపాల్ రెడ్డి, టీడీపీ నాయకులు బీసు అరుణ్ కుమార్, బైరగాని శంకర్ యాదవ్ సందు రమేష్ దూదేకుల చిన్న ఖాదర్ (కాలై ) కూలింగ్ షాప్ బాషా, టైలర్ పాండు, మహేంద్ర, బోర్ మెకానిక్ సుబ్రహ్మణ్యం, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైద్య అధికారిపై చర్యలు తీసుకోండి

**- ఒంగోలు స్పందనలో వినతిపత్రం అందజేసిన**

షెడ్యూల్ కులాల పరిరక్షణ సొసైటీఅధ్యక్షుడు కాటమాల చెన్నకేశవులు

కంభం, మేజర్‌న్యూస్: షెడ్యూల్ కులాల పరిరక్షణ సొసైటీ అధ్యక్షులు కాటమల చెన్నకేశవులు ఒంగోలు కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో కంభం ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని, డాక్టర్లు వారి ఇష్టం వచ్చినపుడు వచ్చి వెళ్తున్నారని కంభం ప్రభుత్వ వైద్యశాల ఇన్చార్జి



సూపరెంటెంట్ ప్రజలకు వైద్యశాలలో అందుబాటులో ఉండటం లేదని పేద విద్యార్థులు ఫిట్నెస్ వైద్య పరీక్షలకు వచ్చినపుడు వారు లేకపోవడం వలన చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఇవే కాకుండా పలు రకాల అవినీతులు జరుగుతున్నాయని పై అధికారులు వెంటనే స్పందించి తగిన ఎంక్వయిరీ చేయించి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఒంగోలు ప్రగతిభవన్లో జిల్లా కోఆర్డినేటర్ మూర్తికి స్పందన కార్యక్రమంలో అర్జీ ఇవ్వటం జరిగింది. కాటమల చెన్నకేశవరావు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో జరుగుతున్నటువంటి అన్యాయాలను అధికారులు తొందరగా స్పందించి వైద్యశాల సిబ్బందిపై చర్యలు తీసుకొని పేద ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యం అందేలా చూడాలని పేదలకు అన్యాయం జరిగే ప్రతి చోట షెడ్యూల్ కులాల పరిరక్షణ సొసైటీ అండగా నిలుస్తామని కాటమల చెన్నకేశవరావు అన్నారు.

## పోరాటాలకే ఆదర్శం అంగన్వాడీల పోరాటం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో42 రోజులపాటు తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు సమ్మెలో పాల్గొని నిరసన తెలుపుతూ ప్రభుత్వం దిగి వచ్చేవరకు పోరాటం చేసి విజయం సాధించిన అంగన్వాడీల పోరాటం కార్మిక వర్గ ఉద్యోగ ఉపాధ్యాయ పోరాటాలకు ఆదర్శమని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య అన్నారు. స్థానిక గిద్దలూరు ఎమ్మార్వో కార్యాలయం నుండి ఐసిడిఎస్ కార్యాలయం దాకా సమ్మె విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు డి.స్వర్ణ, ఏ మున్నా మాట్లాడుతూ పోరాటాల ద్వారానే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఈ సమ్మెకు సహకరించిన వివిధ ప్రజా సంఘాలకు, ఉద్యోగ ఉపాధ్యాయ, రాజకీయ పార్టీలకు, ట్రేడ్ యూనియన్లకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ తరపున విప్లవ అభినందనలు అన్నారు. ఈ విజయోత్సవ ర్యాలీలో వివిధ ప్రజాసంఘాల నాయకులు యుటిఎఫ్ మండల కార్యదర్శి ఏ.ఆవుల రాజు, సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ, సిఐటియు నాయకులు బి.నర్సింహులు, వై.సింగరయ్య, డి.థామస్, ఎస్.కె.జహీరా, డి.శ్రీనివాసులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



## చెంచు పేద పిల్లలకు చలి కోట్లు పంపిణీ

**- మండల పాస్టర్స్ యూనియన్ అధ్యక్షులు, చాట్ల గంగయ్య**

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగుంట్ల గ్రామం బోటి గూడెం నందు చెంచు గిరిజన పేద పిల్లలకు చలి కోట్లు పంపిణీ చేయడం జరిగింది. చెంచు పిల్లలు చలికి ఇబ్బంది పడుతున్నారని వారిని గమనించి వారి కొరకు చలి కోట్లు పంపిణీ చేసిన చాట్ల గంగయ్య దాతృత్వం చాలా గొప్పదని నల్లగుంట్ల గ్రామ సచివాలయ కన్వీనర్ మొద్దు తిరుపతిరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్లగుంట్ల సర్పంచి మొద్దు నాగలక్ష్మి, ఫీల్డ్ వర్కర్ యలకపాటి ప్రేమన్న, జిపిఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు నీలా కుమారి, సువార్తికులు చాట్ల ఏలియా మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ చాట్ల మనెమ్మ, కార్యదర్శి చాట్ల రాజు, కోశాధికారి చాట్ల ఎస్తేరు రాణి, పాస్టర్లు, గూడెం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై మంత్రి ఆదిమూలపుకి వినతి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లి గ్రామంలో పలు సమస్యలు ఉన్నాయని ఈ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ప్రజలు నిరాశగా ఉన్నారని ఈ విషయాన్ని రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ బాబును జరుగుమల్లి గ్రామ ఉప సర్పంచ్ దుంప అనిల్ కుమార్ రెడ్డి తమ గోడును వినిపించు కున్నారు. మా గ్రామంలో ప్రధానంగా స్మశానాలకు బాటలేక స్థలాలు లేక వాళ్ళు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని మంత్రిని మొరపెట్టుకున్నారు. అదే మాదిరిగా పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు. స్పందించిన మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యలు తీర్చడం కోసమే జగన్ అన్న తను ఇక్కడ ఈ నియోజకవర్గాన్ని పంపించడం జరిగిందని కావున సమస్యను సామరస్యంగా పరిష్కరిస్తామని మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు వివరించారు. అయితే అధికారం ఉన్నప్పటికీ గ్రామాల సమస్యను పరిష్కారం మార్గం చేపడతానని మంత్రివర్యులు హామీ ఇచ్చారు అనంతరం గ్రామాల వారీగా నాయకుల కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన మనోహర్, స్థానిక సర్పంచ్ కే.పున్నారావు, వైసీపీ ఎంపీపీ పులి బిక్షాలు, మండల జేఏసీ కన్వీనర్ టి.రామచంద్రయ్య పాల్గొన్నారు.



## భట్టిప్రోలు,లో పుట్టినరోజు వేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు మంగళవారం భట్టిప్రోలు మండల పరిధిలో,తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ప్రతి గ్రామంలో గ్రామ పార్టీల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల సందర్భంగా భారీ కేకులను ఏర్పాటు చేసి వేడుకలు నిర్వహించారు.భట్టిప్రోలు గ్రామ పార్టీ ఆధ్వర్యంలో,రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా సారథ్యంలో భారీ కేకును ఏర్పాటుచేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యడ్ల జయశీలరావు,ఆదిన బసవపున్నయ్య,వేల్పూరి నాగేశ్వరరావు,ఎర్రంశెట్టి శంకర్, బడుగు సాంబశివుడు, గొట్టుముక్కలు లేనిన్,ఇర్ఫాన్ బేగ్, నర్రా గోపి,సుబ్బు,షంషుద్దీన్ త దితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన టిడిపి నేతలు



పీసీపల్లి, మేజర్‌న్యూస్: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా మండలంలోని పలు గ్రామానికి చెందిన టిడిపి నేతలు రక్తదానం చేశారు. మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కనిగిరి టిడిపి కార్యాలయంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఏనుగంటి శ్రీను, ములకా నాగేశ్వరరావు, ఏనుగంటి నాగేంద్రబాబు, కోమటిగుంట్ల వీరయ్య, ఉండెల పిచ్చిరెడ్డి, మూలె సత్తిరెడ్డి, కనపర్తి శ్యాంసన్, భైరబోయిన రత్నం యాదవ్, పరిమి శర్మ, నెలకుర్తి వీరనారాయణ, నెలకుర్తి మాల్యాద్రి, ముప్పూరి మాల్యాద్రి, నెలకుర్తి వెంకట్రావు పాల్గొన్నారు.

## అక్కిరాజు దిబ్బలో ఇంటింటికి తెలుగుదేశం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం దుండివారిపాలెం పంచాయతీలో అక్కిరాజు దిబ్బలో ఇంటింటికి తెలుగుదేశం మీ మాట -నా బాట కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో గ్రామాలలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి ఉమ్మడి మినీ మేనిఫెస్టోను మహిళామణులకు వివరించి చీరెలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాజకీయంలో సంపాదించుకోవడం కోసం రావడం లేదన్నారు.నియోజకవర్గ స్థాయిలో వేగేశన ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తూ పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానన్నారు.నన్ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు ,నక్కల వెంకటస్వామి ,కుమ్మరికుంట దాస్ ,తాతా లీలా వరప్రసాదరావు,బొడ్డుకురి విజయ , తెలుగుదేశం పార్టీ నాయకులు,జనసేన పార్టీ నాయకులు,సైనికులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం జాతీయ ప్రధానకార్యదర్శి, యువగళం పాదయాత్ర సారథి, యువనేత నారాలోకేష్ జన్మదిన వేడుకలను మంగళవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య), ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా తెలుగుదేశం అభిమానులు, నాయకులు, కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరాచక అవినీతి వైసీపి ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు కంకణం కట్టుకుని ప్రజాసమస్యలపై పోరాటం చేస్తూ యువగళం పాదయాత్ర చేపట్టి రాష్ట్రప్రభుత్వం అడ్డంకులు సృష్టించినా అన్నింటినీ అధిగమించి విజయవంతంగా పాదయాత్ర చేపట్టి క్షేత్రస్థాయిలో ప్రజలదగ్గరకు వెళ్ళి గ్రామాలలో సమస్యలను తెలుసుకుని తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చి కార్యకర్తలకు భరోసా కల్పి ఈకార్యక్రమంలో బి.వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య, కామనబో యిన వెంకటస్వామి, పి.రవికుమార్, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, వి.నారాయణ, జి.వెంకటరామరాజు, పోకల మాల్యాద్రి, ఆర్.వి, బి.మాలకొండయ్య, వెంకటేశ్వర్లు, మిల్లుశ్రీను, బండారు వెంకటరామయ్య, డీ.తిరుపతయ్య, యస్.సుబ్బయ్య, కె.వెంకటకొం డయ్య, ఇండ్ల లక్ష్మణ్, బి.శ్రీను, పి.నారాయణరావు, పి.రవణయ్య, యేసు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కురిచేడులో ....**

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నాయుడు 41వ జన్మదిన వేడుకలు ఘనంగా మంగళవారం నిర్వహించారు. కురిచేడు మండలంలో తెలుగుదేశం పార్టీకి సంబంధించి రెండు వర్గాలుగా విడిపోయి వేరువేరుగా లోకేష్ నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీలో నాయకులు వర్గం వారు స్థానిక సినిమా హాల్ పక్కనే ఉన్న టిడిపి కార్యాలయం నందు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గురునాథం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తమ నాయకుని నారా లోకేష్ నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించిన ఆనందాన్ని పంచుకున్నారు. కార్యకర్తలు స్వచ్ఛందంగా మెండైన ఉత్సాహంతో గ్రామీణ ప్రాంతంలో నుండి తరలివచ్చి కేకులు కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. టిడిపి సీనియర్ నాయకుడు వనపర్తి శేషయ్య, అస్సాన్ మియా, దాదాసాహెబ్, మోషే, గంధం గురునాథం, మొగల్ మస్తాన్వలి, రమణారెడ్డి, కాట్రాజు వెంగయ్య, ఫాంద్రి సుభాని, బిక్షాలు, దాసు, కంభంపాటి సామ్యేలు, బాషా, ఏమయ్యా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలందరికీ వైద్యపరీక్షలు నిర్వహించి ప్రజారోగ్యం లక్ష్యంగా జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు, నాయకులు అన్నారు. మంగళవారం సిఎస్ పురం సచివాలయాల పరిధిలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారులు పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రజలకు అందుబా టులో ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద వైద్యశిబిరాలు నిర్వహించి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీచేసి ఆరోగ్యవంతులుగా ఉండాలని లక్ష్యంగా ప్రభుత్వం పలుకార్యక్రమాలు చేపట్టినట్లు ప్రజలు కార్యక్రమాలను సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ రామచంద్రరావు, మండల జెసిఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, పంచాయితీ కార్యదర్శి రాంప్రసాద్, ప్రభుత్వ వైద్యాధికారులు,సచివాలయం కన్వీనర్ సంగిశెట్టి వాసు, నాయకులు బత్తుల మాల్యాద్రి, బి.దేవరాజు, తోట రమేష్, రాజేష్, వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ 127వ జయంతి వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట పంచాయతీ పరిది లోని మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలు ప్రాధనోపాధయురాలు కే.మల్లేశ్వరి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్‌ను ముద్దుగా నేతాజీ అని పిస్తారని, అయన పుట్టినరోజును పరక్రమ దివస్‌గా జరుపుకుంటామని తెలుపుతూ, ఆయన బ్రిటీస్ వారిని ఎదురించుతూ స్వాతంత్ర సంగ్రామంలో ఆజాద్ హింద్ పౌజ్ (ఆర్మీ) భారత జాతీయ సైన్యం తయారు చేసి జై హింద్ అనే నినాదంతో పోరాడిన వీరయోధుడని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, వాక్తృత్వ పోటీలను నిర్వహించి పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది ఎస్.గుణశేఖర్ బాబు, శ్రీహరి, బుజ్జమ్మ, శివపార్వతి, అరుణ, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం



బల్లికురవ, మేజర్‌న్యూస్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం తూతూమంత్రంలా సాగింది. గంటలోపే ముగించారు. ఉదయం 11 మొదలు కావాల్సిన సమావేశం 12 గంటలకు మొదలైంది. సమావేశానికి హాజరైన అధికారులు వారు ముందుగా తయారు చేసుకున్న స్క్రిప్ట్ చదివి వినిపించారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి బాలసుబ్రమణ్యం ఎంపీడీవో బ్రహ్మయ్య తాసిల్దార్ రవిబాబు, జట్పిటిసి చింతల అంజలి, వైస్ ఎంపీపీ ఇప్పల వెంకట సుబ్బారెడ్డి, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.

**గైర్హాజరైన సర్పంచలు, ఎంపీటీసీలు, అధికారులు**

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్వసభ్య సమావేశంలో సమస్యలను లెవనెత్తి పరిష్కారించు కోవాల్సిన భాద్యత ప్రజాప్రతినిధులపై ఉంది. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ సర్వసభ్య సమావేశానికి పలువురు సర్పంచలు,ఎంపిటీసీలు గైర్హాజరయ్యారు. దీంతో కుర్చీలన్నీ ఖాళీగా దర్శినమిచ్చాయి. ప్రజాసమస్యలపై చర్చించేందుకు కూడా సమావేశాలకు రాకపోవడం ఏమిటోనని హాజరైన తోటి ప్రజాప్రతినిధులు, అధికారులు చర్చించుకున్నారు. అదేవిధంగా ఆర్ అండ్ బి అధికారి, సాంఘిక సంక్షేమం, ఎక్సైజ్, పోలీసు తదితర పలు శాఖల అధికారులు సమావేశానికి హాజరు కాలేదు. ప్రోటోకాల్ ప్రకారం జరిగే మండల సమావేశానికి కొందరు షాడో సర్పంచ్లు రాగా మరికొందరు నాయకులు దర్జాగా వచ్చి కూర్చున్నారు. మండల సమావేశం సమోసా తిన్నామా టీ తాగి వెళ్ళామా అన్న చందంగా జరిగింది.

## రాజంపల్లిలో వైద్య శిబిరం

దర్శి, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల బాపట్ల విద్యార్థులచే జాతీయ సేవా పథకం కార్యక్రమంను రాజంపల్లిలో నిర్వహించారు. ఈ శిబిరంలో భాగంగా పశు వైద్య శిబిరంలో పశువులను పరీక్షించి వాటికి వైద్యం చేసి మందులను డాక్టర్ నాగమణి అందచేశారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్‌ను నిషేదిస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలలచె ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వస్తువులు వాడుట కలుగు అనర్థాలు గురుంచి బాలలు తెలియ చేశారు. గ్రామంలో విద్యార్థులు ర్యాలీలో నిర్వహించారు.

# సేంద్రీయ ఎరువులతో తెగుళ్ల నివారణ: కదిరి పార్థసారథి



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తయారు చేసిన సేంద్రీయ ఎరువులు రైతులకు ఉపయోగపడి తెగుళ్ల నివారణకు పనిచేస్తాయని కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్థసారథి అన్నారు. మంగళవారం కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తయారు చేసిన ఎన్ రీచ్ వర్మి కంపోస్ట్, వర్మీవాష్ ఎరువులను కదిరి పార్థసారథికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వానపాముల ద్వారా తయారు చేసిన వర్మీ వాష్, ఎన్ రీచ్ వర్మీ కంపోస్ట్ ఎరువుల గురించి గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించి పంటల ఎదుగుదలకు సేంద్రియ ఎరువుల వల్ల కలిగే లాభాలు దిగుబడి గురించి వివరించాలని విద్యార్థులకు సూచించి ఎరువులను పరిశీలించి విద్యార్థుల కృషికి అభినందించారు. ఈ ఎరువుల వలన బత్తాయి, మిరప, జామ, దానిమ్మ తోటలలో తెగుళ్ల నివారణకు పంట అధికదిగుబడి సాధించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## కోడికత్తి కేసులో సిఎం జగన్మోహన్ రెడ్డి సాక్ష్యం చెప్పాలి: దళితసంఘాలు



దర్శి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్ అధికారంలో ఐదు సంవత్సరాలు పూర్తి అవుతున్న కోడి కత్తి కేసులో రాజమహేంద్రవరం కేంద్రకారాగరంలో దళితుడైన కత్తి శీను జైల్లో మగ్గుతున్న కత్తి శీను కేసులో వైయస్ జగన్మోహన్ రెడ్డి కోర్టు కు వచ్చి సాక్ష్యంచెప్పాలి డిమాండ్ దళిత సంఘాలు డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ ఆకుల రవిశంకర్‌కు వినతిపత్రము అందచేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన, నాయకులు రాచపూడి మోషే, బీసీ సంక్షేమ సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి అన్నవరం వెంకటేశ్వరావు, డివిఆర్సి నియోజకవర్గ నాయకులు కావూరి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో మురహరి బలసాని



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరిలోని అమరావతి గ్రౌండ్‌లో జాతీయ నాయకుడు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు మాజీ ఎమ్మెల్యే కనిగిరి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు మండల పార్టీ ఉపాధ్యక్షులు మురహరి నరసయ్య, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్యలు పాల్గొని లోకేష్ బాబుకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రక్త దాన శిబిరంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నియోజకవర్గం ఓటర్లు 2,37,057

కనిగిరి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన ఓటరు జాబితాను ఆర్డీఓ కార్యాలయంలో విడుదల చేశారు. కనిగిరి నియోజకవర్గంలోని 6 మండలాలకు సంభందించి 2,37,057మంది ఓటర్లు ఉన్నారు. అందులో హనుమంతునిపాడు మండలంలో మొత్తం 22,986 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 11,760 మంది, స్త్రీలు 11,226 మంది ఓటర్లు ఉన్నారు.వెలిగండ్ల మండలంలో మొత్తం 27,985 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 14,363 మంది, స్త్రీలు 13,622 మంది ఉన్నారు.

సీ.ఎస్.పురం మండలంలో మొత్తం ఓటర్లు 33,980 మంది ఉండగా అందులో పురుషులు 17,207 మంది, స్త్రీలు 16,681 మంది, థర్డ్ జండర్ 2 ఉన్నారు. కనిగిరి మండలంలో మొత్తం ఓటర్లు 71,920 మంది ఉండగా అందులో పురుషులు 36,302 మంది, స్త్రీలు 35,606 మంది, థర్డ్ జండర్ 12 మంది ఉన్నారు. పీసీపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 28,980 మంది ఉండగా అందులో పురుషులు 14,724 మంది, స్త్రీలు 14,724 మంది, థర్డ్ జండర్ 1 ఉన్నారు. పామూరు మండలంలో మొత్తం ఓటర్లు 51,926 మంది ఉండగా అందులో పురుషులు 25,550 మంది, స్త్రీలు 25,746 మంది ఉన్నారు.

# మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట

స్వయం సహాయక సంఘాలకు 'వైఎస్ఆర్ ఆసరా'

నాలుగో విడత ఆసరా నిధులను విడుదల చేసిన సిఎం జగన్మోహన్‌రెడ్డి

లబ్ధిదారులకు బ్యాంకు చెక్కును అందజేసిన మంత్రి ఆదిమూలపు, కలెక్టర్ దినేష్ కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ :వై.ఎస్.ఆర్ ఆసరా పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చెప్పారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా ఉరవకొండలో వై.ఎస్.ఆర్ ఆసరా నాలుగో విడత నిధులను లబ్ధిదారుల ఖాతాలలో జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అనుబంధంగా జిల్లా స్థాయిలో ప్రకాశం భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, పి.డి.సి.సి. బ్యాంకు ఛైర్మన్ వై.ఎం ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు వీరు బ్యాంకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా, జవాబుదారీ తనంతో కూడిన పాలనను అందిస్తున్నట్లు చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం వరుసగా నాలుగో ఏడాది ఈ పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు ఆర్థిక చేయూతను అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ఈ పథకం క్రింద నాలుగు విడతలలో రాష్ట్ర స్థాయిలో రూ 25,571 కోట్ల ఆర్థిక సహాయాన్ని స్వయం సహాయక పొదుపు సంఘాలలోని అక్కచెల్లెమ్మలకు అందించినట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న బకాయిలను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత చెల్లించినట్లు ఆయన వివరించారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. జడ్పీ ఛైర్పర్సన్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా పొదుపు సంఘాలలోని మహిళలకు ఆర్థికంగా చేయూతనిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రజలు అన్ని రంగాలలో నిలదొక్కుకునేలా అనేక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వై.ఎస్.ఆర్.ఆసరా నాలుగో విడతలో భాగంగా జిల్లాలో 36,769 స్వయం సహాయక సంఘాలలోని 3,59,566 మంది మహిళలకు రూ.280.10 కోట్లను వారి ఖాతాలలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందన్నారు. గత మూడు విడతలలో రూ 839.77 కోట్లను అందజేసినట్లు తెలిపారు. నాలుగో విడతతో కలిపి మొత్తం రూ 1119.87 కోట్ల రూపాయలను లబ్ధిదారుల ఖాతాలలో జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులు ఈ నగదును ఉపయోగించుకుని వారి జీవనోపాధి మెరుగుపరుచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి. కార్పొరేషన్ డైరెక్టర్ లింగంగుంట్ల రవిబాబు, డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలను సంక్షేమాల పేరుతో మోసం : ఎమ్మెల్యే స్వామి





సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ఎస్‌సి, ఎస్‌టిలను వైసీపీ ప్రభుత్వం నవరత్న పథకాలు ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మాయ మాటలు చెప్పి తీవ్ర స్థాయిలో మోసం చేశారని కొండేపి శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి సూచించారు. బాబు షూటి భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని పాకల పంచాయతీ అంబేద్కర్ నగర్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్యుత్ అందించమని గుర్తు చేశారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన నాటినుండి ఎస్సీ ఎస్టీలపై అధిక విద్యుత్ వారం మోపి వేలకు వేలు రూపాయలు వసూలు చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం ద్వారా అందించవలసిన రాయితీ పథకాలను అందించకుండా మిగిలిన వారితో పాటే ఎస్సీ, ఎస్టీలకు పథకాలను వైసీపీ ప్రభుత్వం అందిస్తుందన్నారు.గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలల్లో ఎస్సీ ఎస్టీలకు వివిధ రకాల సంక్షేమ పథకాలను అందించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడింది చంద్రబాబు ప్రభుత్వమే నని ఆయన తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని నాలుగేళ్లు పాటు నిర్వీర్యం చేసి ప్రస్తుతం జగన్ విదేశీ విద్యా అని పేరు పెట్టుకున్నారు అన్నారు. ఎస్సీ ఎస్టీలకు దూరమైన విదేశీ విద్యా పథకాన్నిక్యాబినెట్‌లోని ఎస్సీ మంత్రులు కనీసం ప్రశ్నించిన దాఖలాలు లేవన్నారు. ఎస్సీ ఎస్టీ కాలనీలోని రహదారులన్నీ తెలుగుదేశం ప్రభుత్వంలోనే నిర్మించినవని ఆయన గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ఎస్సీ కాలనీలో కూడా రోడ్లు మురుగునీటి కాలువలు నిర్మించలేదన్నారు. తెలుగుదేశం పార్టీ రాబోయే ఎన్నికల్లో అధికారం లోనికి వస్తుందని ఎస్సీ కాలనీలోని రహదారులు మురుగునీటి కాలువలు విద్యుత్ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కోనపురెడ్డి సుబ్బారావు, నాయకులు సన్నె బోయిన మాలకొండయ్య,మించాల బ్రహ్మయ్య, రాజగోపాల్‌రెడ్డి, పాకల గ్రామ సర్పంచ్ సైకం చంద్రశేఖర్, సుదర్శ ప్రసాదు, సేలం చంటి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దద్దాలను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం

– సూరిశెట్టి నారాయణస్వామి –

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇంచార్జ్ పదవులు చేపట్టి నేడు కనిగిరికి విచ్చేయుచున్న శుభ సందర్భంగా వారికి స్వాగతం పలుకుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలని హనుమంతునిపాడు మండలం నందనవనం ఎంపీటీసీ సభ్యులు సూరిశెట్టి నారాయణస్వామి అన్నారు.

కనిగిరిలోని పవిత్ర కళ్యాణమండపంలో నిర్వహిస్తున్న పరిచయ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్య నారాయణ రెడ్డి, ఒంగోలు పిడిసిసి పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి బన్నీ, జడ్పీటీసీలు మడతల కస్తూరి రెడ్డి, గుంటక తిరుపతి రెడ్డిలు హాజరవుతారని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో ప్రజలు అధికంగా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.








# పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్

- విజయవంతంగా రెండో టన్నల్ పూర్తి చేసిన ఎంఈఐఎల్
- తొలి టన్నెల్‌ను 2021 జనవరిలో పూర్తి చేసిన మేఘా సంస్థ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ రెండో టన్నెల్‌లో మేఘాలి బ్రేక్ త్రూ మంగళవారం జరిగింది. దీనితో ఈ ప్రాజెక్టులో రెండు టన్నెల్స్ నిర్మాణం చిన్న చిన్న పనులు మినహా పూర్తి అయినట్లే. టన్నెల్ బోరింగ్ మెషిన్ ద్వారా రెండు టన్నెల్స్ నిర్మాణాన్ని మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎం ఈ ఐ ఎల్ ) పూర్తి చేసింది. ఈ ప్రాజెక్ట్ టన్నెల్స్ తవ్వకం 15 సంవత్సరాల క్రితం ప్రారంభమైంది. 2020లో తొలి టన్నెల్‌లో 3.6 కిలోమీటర్లు, రెండో టన్నెల్‌లో ఏడున్నర కిలోమీటర్ల పనులు చేపట్టిన ఎంఈఐఎల్ విజయవంతంగా వాటిని పూర్తి చేసింది. టన్నెల్స్ తవ్వకాన్ని పూర్తి చేసిన అధికారులు, కాంట్రాక్టు సంస్థ, సిబ్బందిని ప్రభుత్వం అభినందించింది. తొలి టన్నెల్‌ను ఎంఈ ఐఎల్ 2021 జనవరి నెలలో పూర్తి చేసింది. 13 నెలల్లోనే మూడున్న కిలోమీటర్ల తవ్వకం పనులు పూర్తి చేసి ఈ టన్నెల్ ను పూర్తి చేసింది. తొలి టన్నెల్ పనులు ప్రారంభమైన 12 సంవత్సరాల తరువాత బ్రేక్ త్రూ ఐంది. రెండో టన్నెల్ లో ఏడున్నర కిలోమీటర్ల తవ్వకం పనులను టిబిఎం ద్వారా ఎంఈఐఎల్ మంగళవారం పూర్తి చేసింది. ప్రకాశం జిల్లా దోర్నాల సమీపంలోని కొత్తూరు నుంచి నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీశైలం ప్రాజెక్ట్ ఎగువ భాగంలోని కొల్లం వాగు వరకు రెండు టన్నెల్స్ తవ్వకం పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని జల వనరుల శాఖ చేపట్టింది. తొలి టన్నెల్ ఏడు డయా మీటర్ల వ్యాసార్ధంతో, రెండో టన్నెల్ 9.2 డయా మీటర్ల వ్యాసార్ధంతో తవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో టన్నెల్ పొడవు 18. 82 కిలోమీటర్లు. తొలి టన్నెల్ నుంచి మూడు వేల క్యూసెక్కులు, రెండో టన్నెల్ నుంచి 8500 క్యూసెక్కులు చొప్పున రోజుకు ఒక టి ఎం సి నీటిని తరలించేలా వీటిని డిజైన్ చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రెండు టన్నెల్స్ పనులు ఎం ఈ ఐ ఎల్ చేపట్టింది. తొలి టన్నెల్ పనులు చేప ట్టిన 13 నెలల కాలంలో మిగిలిన 3. 6 కిలోమీటర్ల తవ్వకాన్ని ఎం ఈ ఐ ఎల్ పూర్తి చేసి బ్రేక్ త్రూ సాధించింది. ఆ తరువాత రెండో టన్నెల్ పనులు ప్రారంభించి ఈ రోజు బ్రేక్ త్రూ సాధించింది ఎం ఈ ఐ ఎల్. ఈ టన్నెల్స్ పూర్తి అయ్యి శ్రీశైలం జలాశయం నుంచి నీటి తరలింపు ప్రారంభము అయితే ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతం తో పాటు, నెల్లూరు, కడప జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ప్రకాశం జిల్లాలో 3. 5 లక్షల ఎకరాలు, నెల్లూరు లో 80 వేల ఎకరాలు, కడప జిల్లాలో 30 వేల ఎకరాలకు సాగునీరు వెలుగొండ ప్రాజెక్ట్ వల్ల లభిస్తుంది. ఈ మూడు జిల్లాల్లోని 30 మండలాలకు చెందిన 16 లక్షల మంది ప్రజలకు తాగు నీరు అందుతుంది. వెలుగొండ టన్నెల్ లో ఆసియాలోనే అతిపెద్ద కన్వేయర్ బెల్ట్ ను ఉపయోగించారు. ఇది 39 మీటర్ల పొడవు ఉంది. టన్నెల్ తవ్వకం సమయంలో వచ్చే రాళ్ళు, మట్టిని ఇది బయటకు తీసుకొస్తుంది. ఈ టన్నెల్స్ లో ఆడిటింగ్ లేకుండా పనులు పూర్తి చేశారు. ఏదైనా టన్నెల్ నిర్మించే సమయంలో ఆడిటింగ్ చేస్తారు. ఆడిటింగ్ అంటే టన్నెల్ ఉపరితల భాగం నుంచి ఒక రంధ్రం చేసి దాని ద్వారా ఏవైనా అత్యవసర సమయాల్లో యంత్ర సామాగ్రి, వస్తువులు, కార్మికులను తరలించేందుకు ఉపయోగించే మార్గం. ఈ అవకాశం లేకపోవటం తో ఎం ఈ ఐ ఎల్ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ టన్నెల్ పనులు చేపట్టిన తరువాత అనేక అవాంతరాలు ఎదుర్కొంది. ప్రాజెక్ట్ నిర్మాణానికి అవసరమైన ఇసుక, సిమెంట్, ఇనప సామగ్రి , యంత్రాలను కర్నూల్ జిల్లా సంగమేశ్వరం నుంచి 125, 800 టన్నుల బరువును మోయగలిగే రెండు పంట్ల ద్వారా కొల్లం వాగు వరకు తరలించి, అక్కడి నుంచి వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతానికి తరలించింది ఎం ఈ ఐ ఎల్ . పంటు ఈ సామాగ్రిని తరలించేందుకు పది గంటల సమయం పట్టేది. ప్రాజెక్ట్ లో పనిచేసే సిబ్బందిని శ్రీశైలం డ్యామ్ నుంచి స్పీడ్ బోట్స్ ద్వారా తరలించింది. ఏదైనా అనుకోని సంఘటన జరిగినపుడు ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతం నుంచి కార్మికులు సిబ్బందిని తీసుకురావాలంటే కనీ సం రెండు గంటల సమయం పడుతుంది. టన్నెల్ లోపల పనిచేసే కార్మికులు 60 డిగ్రీల సెంటీగ్రేడ్ అంత వేడిని భరించాల్సి వచ్చేది. పనిచేసే కార్మికులు సిబ్బందికి అవసరమైన మంచినీటిని కూడా మరబోట్ల ద్వారా తరలంచాల్సిన క్లిష్టమైన పరిస్థితి నెలకొన్నా వాటన్నింటిని అధిగమించి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేశామని పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ఎం ఈ ఐ ఎల్ మేనేజర్ పీ. రాంబాబు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ పనులు జరిగే ప్రాంతం అభ యారణ్యంలో ఉంది. ఇక్కడ వన్యప్రాణులకు ఇబ్బంది కలిగించేలా ఎలాంటి పనులు చేపట్టకూడదు. ప్రతి రోజూ సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం లోగానే పనులు చేపట్టాలి. ఆ తరువాత ఎలాంటి వాహన, యంత్ర కదలికలు ఉండకూడదు. ఈ ప్రాజెక్ట్ అంతా నీలం సంజీవరెడ్డి పులుల అభయారణ్యం పరిధిలో ఉండటమే దీనికి ప్రధాన కారణం. ఆ నిబంధలు పాటిస్తూనే ఎం ఈ ఐ ఎల్ పనులు పూర్తి చేసింది. అదే సమయంలో ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి వల్ల పనులకు ఆటంకం కలగకుండా ప్రత్యేక చర్యలను ప్రభుత్వ సహకారంతో ఎం ఈ ఐ ఎల్ తీసుకుంది. పనులు జరిగేలా చూసింది. ప్రతి సంవత్సరం వచ్చే భారీ వర్షాలు, వరదల ప్రభావం కూడా పనులపై పడకుండా ఎం ఈ ఐ ఎల్ చర్యలు చేపట్టింది . ఇదిలా ఉంటె జలవనరుల శాఖ ఈ ఈ పురార్ధన రెడ్డి వెలు గొండ టన్నెల్ బ్రేక్ త్రూ ప్రాంతాన్ని సందర్శించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టతర మైన వెలుగొండ ప్రాజెక్ట్ పనులను ఇష్టంతో చేసి పూర్తి చేశామని అన్నారు. పులుల అభయారణ్యంలో ఈ ప్రాజెక్ట్ ఉన్నా అన్ని నిబంధనలు పాటించి పనులు పూర్తి చేశామని, వచ్చే సీజన్లో నీటిని ఈ టన్నెల్స్ ద్వారా విడుదల చేస్తామని తెలిపారు.






## రాజంపల్లిలో వైద్య శిబిరం

దర్శి, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల బాపట్ల విద్యార్థులచే జాతీయ సేవా పథకం కార్యక్రమంను రాజంపల్లిలో నిర్వహించారు. ఈ శిబిరంలో భాగంగా పశు వైద్య శిబిరంలో పశువులను పరీక్షించి వాటికి వైద్యం చేసి మందులను డాక్టర్ నాగమణి అందచేశారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్‌ను నిషేదిస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలలచె ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వస్తువులు వాడుట కలుగు అనర్దాలు గురుంచి బాలలు తెలియ చేశారు. గ్రామంలో విద్యార్థులు ర్యాలీలో నిర్వహించారు.

## పేదల పక్షపాతి కూనంనేని సాంబశివరావు



బాపట్ల మేజర్‌న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పిట్లవానిపాలెం మండలం కోడూరు గ్రామంలో కొత్తగూడెం శాసనసభ్యులు శ్రీ కూనంనేని సాంబశివరావు గారి సన్మాన సభ కార్యక్రమంలో నరేంద్ర వర్మ గారు పాల్గొన్నారు.అనంతరం కూనంనేని సాంబశివరావు గారిని దూశాల్వతో సన్మానించారు.

## నిబంధనలకు విరుద్ధంగా హాస్పటల్స్‌కు పర్మిషన్ ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా హాస్పిటల్స్‌కు పర్మిష న్ ఇచ్చి, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయకుండా, మాన్యువల్ సర్టిఫికెట్లు ఇస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని, విచారణ చేపడతామని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ పద్మావతి తెలిపినట్లు మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ తెలిపారు. మంగళవారం మంగళగిరిలో డైరెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రకాశం జిల్లా డిఎంహెచ్వో పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌తో సుజన్ మాదిగ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో 1000 పైగా ప్రైవేట్ హాస్పిటల్స్ ఉన్నవని, వాటిలో కేవలం 365 హాస్పిటల్‌కి మాత్రమే ఆన్లైన్ రిజిస్ట్రే షన్ చేశారని, వాటిలో కూడా జిల్లా వైద్యాధికారిని సంతకం కూడా అప్లోడ్ చేయలే దని, ఆధారాలతో సహా చూపిం చారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌కు ఈ మధ్య కాలంలో సంతపేటలో ఉన్న ఉపాస్ హాస్పిటల్‌కు ఫైర్ ఎన్ఓసి సర్టిఫికెట్ లేకపో యినా, పొల్యూషన్ సర్టిఫికెట్ లేకపోయినా పర్మిషన్ ఇచ్చారని, అదేవిధంగా ఒంగో లు 60 అడుగుల రోడ్‌లోని ఎస్సార్ హాస్పిటల్‌కు జిల్లా కమిటీ అప్రూవల్ లేకుండా రిజిస్ట్రేషన్ చేశారన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. లోకేష్ జన్మదిన వేడుకలలో వెంకట్ సోదరుడు గరికపాటి వెంకట్ పాల్గొని టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేశారు. ముండ్లమూరు, మారెళ్ల ప్రభుత్వ హాస్పిటల్‌లోని రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణీ చేశారు.